# CLCI BIBLE INSTITUTE

**Christianpet NIDUBROLU**

# రబ్బీ యేసు -నిష్ణాత ఉపాధ్యాయుడు

# RABBI JESUS - THE MASTER TEACHER




రెవ. డేవిడ్ కీని

**Rev. David Koenig**

# రబ్బీ యేసు – నిష్ణాత ఉపాధ్యాయుడు

## RABBI JESUS – THE MASTER TEACHER

## ఉపోద్ఘాతము:- Introduction

బోధకునిగా ప్రభువునిగురించి మన ధ్యానం ప్రారంభిస్తుండగా, ఈ ధ్యానాన్ని అపోస్తలుడైన యాకోబు దృష్టిలోనుండి మనము గమనినంచవలసి యున్నది. యాకోబు 3:1-2 " నా సహోదరులారా, బోధకులమైన మము మరి కఠినమైన తీర్పు పొందుదమని తెలిసికొని మీలో అనేకులు బోధకులు కాకుండుడి. అనేక విషయములలో మనమందరము తప్పిపోవుచున్నాము...." ప్రభువుకున్న సాత్వీకము మనకంటే వేరైనది. మనము అనేక విషయములలో బలహీనులముగా ఉన్నాము గనుక దేవుని వాక్యవిషయములో ప్రభువును మాదిరిగా ఉంచుకొని మనలను మనము అభివృద్ధి చేసుకొనవలసియున్నది.

## సాధారణ ప్రతిస్పందన:- General Reaction

ఈనాటి బోధకులకు ఉన్న సురూపమైనను సొగసైనను అతడు లేని వాడు. ఈనాటి సినిమా స్టార్లు కేవలము ఘనతమీదే ఆధారపడి బ్రతుకుచున్నారు. కాని ప్రభువు తనయొక్క అత్యద్భుత జ్ఞాన నైపుణ్యముతో ఈనాటి జ్ఞానులను అధిగమించినాడు. ప్రభువు తన అభిమానులకు బందీ కాడు. తన బోధనా నైపుణ్యంతో అభిమానులను తన బందీలనుగా చేసుకొని, వారికి ఈ భూమిమీద అశీర్వాదకరమైన జీవితాన్ని ఇచ్చి తద్వారా వారికి పరలోక నిత్యజీవమును మహిమను ప్రసాదించువాడు.

అతడు తన తలను వాల్చుటకైనను చోటులేని వాడు. అతడు ఈ లోక సంపదలు లేనివాడై యుండి, మనకు చిమట కొట్టని తుప్పు పట్టని దొంగలు దొంగిలించలేని దోచుకోలేని పరలోక సంపదను అనుగ్రహించుచున్నాడు. ప్రభువు బోధించనదేమనగా ధనవంతుడు దేవుని రాజ్యములో ప్రవేశించుటకంటే సూదిబెజ్జములో ఒంటెదూరుట సలభము. ఇది వినినవారు అలాగైతే ఎవడు రక్షణ పొందగలడని ప్రభువును అడిగినారు. అందుకు ప్రభువు " మనుష్యులకు అసాధ్యములైనవి దేవునికి సాధ్యములని చెప్పెను." లూకా 18:25-26. ఈవిధంగా గొప్ప బోధకుడైన యేసు మనుష్యులను సరైన మార్గములోనికి మలుపుచున్నాడు.

కాని ఈనాటి ఆధునికవాదులకు ప్రభువుయొక్క బోధలు ఎక్కుటలేదు కారణమేమనగా వారు తమ సమయమంతా ఈలోక సంపద కొరకును మరియు సఖము కొరకును వ్యయపరచు చున్నారేగాని ప్రభువు బోధలకు ఏమాత్రము ప్రతిస్పందించుటలేదు. ఆనాటి ప్రజలు అనేకులు ఆయనను వెంబడించినట్లుగా మనము కూడా ఆయనను వెంబడించి, ఆయన బోధలను చూచి మరియు విని సరైన రీతిగా ప్రతిస్పందించుదాము. యేసు యొక్క మాటలను గూర్చి మరియు క్రియలను గూర్చి నలుగురు సువార్తీకులు ఒకే విధంగా స్పందించినట్లుగా మనముగూడా ఆయన బోధలను వరుసగా ధ్యానించుచూ మనము కూడా ఫలితాన్ని పొందుకుందాము.

+ గలిలయ సముద్రతీరాన బహుజనసమూహములు ఆయన బోధలను విని మరియు చూచి ఆశ్యర్యపడి ఇశ్రాయేలు దేవుని మహమ పరచిరి. మత్తయి 15:29-31
+ తూరు ప్రాంతమునుండి తిరిగి వస్తూ, సీదోను మీదుగా దెకపొలి ప్రాంతముద్వారా గలిలయ సముద్రతీరమునకు వెళ్తూ ఆయన చేసిన బోధలను విని ఆయన చేసిన ఆశ్చర్యకార్యములను చూచి ప్రజలు అమితముగా ఆశ్చర్యపడి 'ఈయన సమస్తమును బాగుచేసియున్నాడని చెప్పుకొనిరి.' మార్కు 7:37.
+ గలిలయ మరియు దెకపొలి ప్రాంములనుండే కాకుండ, యెరూషలేము, యూదయా మరియు యొర్దాను అవల ప్రాంతముల నుండియు బహు జనసమూహములు ఆయనను వెంబడించెను. మత్తయి 4:25.
+ యేసు కొండమీద ప్రసంగం ముగించి క్రిందకు దిగివచ్చినప్పుడు బహుజనసమూహములు ఆయనను వెంబడించెను. మత్తయి 8:1. మరల మరల గొప్ప జనసమూహములు ఆయనను అనుసరించినట్లుగా వ్రాయబడినది. మత్తయి 13:2. మట్టలాదివారమున మాత్రమే కాకుండా అనేక సందర్భాలలో ప్రజలు ఆయనను వెంబడించిరి. మత్తయి 21.
+ యేసు అందరిచేత ఘనతనొంది, వారి సమాజమందిరాలలో బోధించుచూవచ్చెను. లూకా 4:15.
+ ప్రజలు యేసుయొక్క అధికారమునకు విభ్రాంతినొంది ఆయన పక్షవాయువు రోగిని స్వస్థపరచినప్పుడు ఈలాంటి

కార్యములను ఎన్నడును చూడలేదని చెప్పుకొనుచూ దేవుని మహిమపరచిరి. మార్కు 2:12. అందరును విస్మయమొంది నేడు గొప్ప వింతలు చూచితిమని దేవుని మహిమపరచుచు భయముతో నిండుకొనిరి. లూకా 5:26.

+ ప్రజలందరు విస్మయమొంది ఈయన దావీదు కుమారుడు కాడా, అని చెప్పుకొనుచుండిరి. మత్తయి 12:23
+ ఆయన స్వదేశములో సమాజమందిరములో బోధించుచుండగా, వారు ఆశ్చర్యపడి ఈజ్ఞానమును ఈ అద్భుతములును ఇతని కెక్కడినుండి వచ్చినవని అనుకొనిరి. మత్తయి 13:54-56.
+ ఆయన బోధించి స్వస్థపరచినప్పుడు, ఆయననెదిరించిన వారందరు సిగ్గుపడిరి, అయితే జనసమూహమంతయు ఆయన చేసిన ఘనకార్యములన్నిటిని చూచి సంతోషించెను. లూకా 13:17.
+ ఆయన కపెర్నహూములోని సమాజమందిరములో బోధించినప్పుడు ఆయన శాస్త్రులవలెగాక అధికారముగలవానివలె వారికి బోధించెను గనుక వారు ఆయన బోధకు ఆశ్చర్యపడిరి. మార్కు 1:22.
+ ఆయన బోధలను గూర్చిన సమాచారము త్వరలో గలిలయ ప్రాంతములందంటా వ్యాపించెను. మార్కు 1:27-28.
+ అనేక ప్రాంత ప్రజలు అక్కడికి చేరినందున ఆయన ఇక పట్టణములో బహిరంగంగా ప్రవేశింపలేకపోయెను. మార్కు 1:45.
+ ఆయన 5000 మందికి ఆహారమిచ్చిన తరువాత యేసు చేసిని సూచికక్రియను చూచి నిజముగా ఈ లోకమునకు రాబోవు ప్రవక్త ఈయనే అని వారు చెప్పుకొనిరి. యోహాను 6:14.
+ ఆయన దేవాలయములో బోధించిన తరువాత యూదులు ఆశ్యర్యపడి చదువుకొనని ఇతనికి ఈ పాండిత్యమెట్లు వచ్చెనని చెప్పుకొనిరి. యోహాను 7:15. "మరియు జన సమూహములలో అనేకులు ఆయనయందు విశ్వాసముంచి క్రీస్తు వచ్చునప్పుడు ఈయన చేసినవాటి కంటే ఎక్కువైన సూచక క్రియలు చేయునా అని చెప్పుకొనిరి". వచనము 31. "నిజముగా ఈయన ప్రవక్త' వచనము 40. ఈయనే క్రీస్తు వచనము 41.
+ యొర్దాను అద్దరిని యోహాను మొదట బాప్తిస్మమిచ్చు స్థలమునకు యేసు వచ్చినప్పుడు అనేకులు ఆయన యొద్దకువచ్చి ఈయనను గూర్చి యోహాను చెప్పిన సంగతులన్నియు సత్యమైనవనిరి. అక్కడ అనేకులు ఆయనయందు విశ్వాసముంచిరి. యోహాను 10:41-42.
+ శతాధిపతియు అతనితో కూడ యేసునకు కావలియున్నవారును, భూకంపమును జరిగిన కార్యములన్నిటిని చూచి, మిక్కిలి భయపడి నిజముగా ఈయన దేవుని కుమారుడని చెప్పుకొనిరి. మత్తయి 27:54.

**<u>ఆయనను గూర్చి ఆయన శిష్యులు ఏమనుకున్నారో మనము ఇప్పుడు గమనించుదాము.</u>**

+ ఆ మనుష్యులు ఆశ్చర్యపడి ఈయన ఎట్టివాడో, ఈయనకు గాలియు సముద్రమును లోబడుచున్నవని చెప్పుకొనిరి. మత్తయి8:27.
+ వారు వచ్చి నీవు నిజముగా దేవుని కుమారుడవని చెప్పి ఆయనకు మ్రొక్కిరి. మత్తయి 14:33.

**<u>ఆయన శత్రువులుకూడా ఆయన గురించి ఆశ్యర్యపడి నోటమాట రాక మ్రాన్పడిపోయిరి.</u>**

+ కైసరు మరియు దేవుని గురించిన యేసుమాటలు విని పరిసయ్యులు ఆశ్చర్యపడి ఆయనను విడిచిపోయిరి. మత్తయి 22:22
+ ఆయన కీర్తన 110 గురించి బోధించినప్పుడు ఆయన ముందు వారు నిలవలేకపోయిరి. ఎవడును మారుమాట చెప్పలేకపోయెను. మరియు ఆదినమునుండి ఎవడును ఆయనను ఒక ప్రశ్నయు అడుగ తెగింపలేదు. మత్తయి 22:45-46.
+ కావున పరిసయ్యులు ఒకరితో ఒకరు మన ప్రయత్నములెట్లు నిష్ప్రయోజనమైన పోయినవో చూడుడి, ఇదిగో లోము ఆయన వెంట పోయినదని చెప్పుకొనిరి. యోహాను 12:19.
+ బంట్రౌతులు ప్రధానయాజకులయొద్దకు వచ్చి, "ఆ మనుష్యుడు మాటలాడినట్లు ఎవడును ఎన్నడును మాటలాడలేదనిరి." యోహాను 7:46.
+ అయినను అధికారులలో కూడా అనేకుటు ఆయనయందు విశ్వాసముంచిరి. యోహాను 12:42.

ప్రభువే స్వయంగా సరైన సమయములో ఈ లోకమునకు దిగివచ్చి ఆయన వాక్యములోని అత్యద్భుత విషయములను మనకు బోధించి మనలను వెలిగించి, మనలను ముందుకు నడిపించుటకు మనకు మార్గదర్శకత్వము వహించుటకు తన ఆత్మను మనకు అనుగ్రహించుట అనునది నిజముగా ఆశ్చర్యం. యోహాను 15:26, 16:7-9, 13-14.

## <u>ఆయనయొక్క స్వస్థతలను అనువర్తనంచేయుట</u>:- Application of His Healings

అద్భుత స్వస్థతలు అనునవి మన అధికారములోలేని విషయమనునది వాస్తవం. అయితే మనం ప్రార్థిస్తాము ఆయన స్వస్థ పరుస్తాడు. ఆయనయొక్క స్వస్థతలు అనునవి మన యెడల ఆయనకున్న ప్రేమకు పరిపూర్ణమైన నిదర్శనము. మనం బోధిస్తూ ఇటువంటి ప్రేమనుప్రదర్శింపగలమా? ఆయన ఇతరుల ఆదరించి ప్రేమించిన రీతిగా మన మాటలు మన క్రియలు ఇతరులను ఆదరించుచున్నవా? ఒక కాలేజిలో ఉన్న లెక్చరరు మరియు విదార్థి అనేక విషయాలలో ఏరీతిగా వేరుగా ఉందురో ఆరీతిగా ఉండుటకు మనము తరగతి గదిలోని ఉపాధ్యాయులం కాదుగదా! రబ్బీయైన యేసు ఆరీతిగా ఉండలేదు గనుక మనము గూడా అరీతిగా ఉండకూడదు.

యేసు యొక్క స్వస్థతలతో మానవులపై ఋజువు చేయబడిన ఆయన ప్రేమ పరిపూర్ణమైనది. సువార్తలను ఒకసారి లోతుగా పరిశీలించినట్లయితే, మత్తయి 4:23, "ప్రతి వ్యాధిని, రోగమును స్వస్థపరచుచు...", 12:16 "ఆయన వారినందరిని స్వస్థపరచి....", 14:14 ఆగొప్ప సమూహమును చూచి... వారిలో రోగులైన వారిని స్వస్థపరచెను." 14:34-36 " ఆయన గెన్నెసరెతు దేశనమునకు వచ్చినప్పుడు... రోగులనందరిని ఆయన యొద్దకు తెప్పించి... ఆయన వస్త్రపుచెంగు ముట్టినవారందరును స్వస్థతనొందిరి." 19:1-2 "గలిలయనుండి, యోర్దాను అద్దరినున్న యూదయ ప్రాంతములనుండి బహు జన సమూహములు ఆయనను వెంబడింపగా, ఆయనను వెంబడింపగా ఆయన వారిని అక్కడ స్వస్థపరచెను." లూకా 6:19 "అందరిని స్వస్థపరచుచుండెను." ఇదే ప్రేమ ఆయన మనఅందరియెడల సహజంగానే ప్రసాదిస్తున్నాడు. ఆయన మనందరి కొరకు మరణించుట ద్వారాను, మనందరి కొరకు ఆయన అనుగ్రహించిన పాపక్షమాపణ ఈ ప్రేమను ఋజువు చేయుచున్నవి. మనము ఇతరులకు బోధించుచున్నప్పుడు కూడా ఇటువంటి ప్రేమ ప్రదర్శించవలసియున్నది. మనము మృతమైనవాటికొరకు మనము బోధించుటలేదుగాని, ఆయన ఎవరికొరకైతే చనిపోయినాడో ఆ నశించు ఆత్మలకు మనము బోధించవలసియున్నది.

పాప శరీర స్వభావములో ఉన్నవారందరి యెడల మనము ఇటువంటి ప్రేమతో కూడిన బోధను అందించవలసియున్నది. కనుక వారిన అర్థం చేసుకుంటూ, వారిని అర్థమగు రీతిలో మన క్రియల ద్వారాను, మాటల ద్వారాను, మరల మరల వారికి ప్రేమతో బోధించు చుండవలెను. యేసు తాను బోధించినట్లుగానే తాను జీవించెను. ఆయన సత్యములో ఉంటూ ప్రతి మానవునియెడల కనికరమును జాలిని ప్రదర్శించినాడు. మనము కూడా మనవులలో భాగమే కనుక మన తోటి మానవులను ప్రేమగలిగిన మన బోధతో చేరుకొనవలసి యున్నది.

## ఆయన స్వస్థతలు ఆయన బోధలమాదిరిగానే ఇతరులతో పోల్చుటకు వీలులేనివి:-
## His Miracles are Unmatched and likewise His Teachings

4000మందిని మరియు 5000 మందిని పోషించుట అనునది మన జ్ఞానమునకు అందని విషయం. యేసు ఈ విషయములో తన దైవశక్తిని వినియోగించినాడు. గాలి మరియు సముద్రము ఆయనకు లోబడినది. దూరమునుండి కూడా అయన రోగులను స్వస్థ పరచినాడు. ఉదా: పక్షవాతముతో బాధపడిన కపెర్నహూములోని శతాధిపతి దాసుడు-మత్తయి 8:5నుండి, సురోఫెనికయకు చెందిన స్త్రీ యొక్క దయ్యముపట్టిన కుమార్తె - మార్కు 7:24 నుండి, పుట్టు గ్రుడ్డివానిని సహితము స్వస్థపరచుట - యోహాను 9:1 నుండి. ఇటువంటి స్వస్థతలు ఇంతకుముందెన్నడు జరుగలేదని ప్రజలు గ్రహించిరి. అదేవిధంగా ఆయన బోధలు కూడా ఇతరులకు పోల్చలేనివి. ఆయన తన బోధకు, తన క్రియలకు కట్టుబడినాడు. ఇతరులు చేయువాటికి మరియు మాట్లాడువాటికి ఆయనే తల మరియు భుజములు. అయితే మన పరిస్థితి ఏమిటి? మన మాటలకు మరియు ప్రేమతో కూడిన మన క్రియలకు మనము కట్టుబడియున్నామా?

ఆయితే యేసు హృదయాలను చదవగలుగునట్లు మనము చేయలేము. సమరయ స్త్రీ యొక్క 'భర్తలను' గురించి ఆలోచించు. యోహాను 4:16 నుండి. కనుక మనుష్యులను లోతుగా చదువగలుగుటయే అత్యంత ప్రాముఖ్యమైనది. అలాగ వారి హృదయాలను గెలుచుకొనేలా వారికి బోధించాలంటే ముందుగా వారిని అనేక రీతులుగా పరిశీలించవలసియున్నది. కనుక మనకు సాధ్యమైనంత వరకువారిని పరిశీలించి పరీక్షించి ఆతదుపరి, వారికి తగినట్లుగా మనము బోధించవలసియున్నది. దీనికొరకు అనుభవము మరియు సమయము అవసరము. ముందుగా ఇతరులను గౌరవించి అతదుపరి వారిని దేవుని కొరకు సాధించాలి. ఈగౌరవించుట అనువిషయం లోనే మనము తప్పిపోవుచున్నాము. అనగా ముందుగా వారి మాటలను, వారి అలోచనలను మనము సరైన రీతిగా పట్టించుకోము. ఆత్మలను సాధించాలన్న, మాటలడుటకు త్వరపడక వారిమాటలు వినుటకు వేగిరపడాలి. ప్రజలను సరైర రీతిగా అర్థం చేసుకొనలేకపోతే మనయొక్క బోధ తేలికగా గురి తప్పవచ్చు.

దీనికి సంబంధంగానే మనం ఒక విషయమును గమనించవలసి యున్నది. యేసు తన బోధలలోని విషయములను ఎక్కడకూడా ఉపసంహరించుకొనుటగాని, క్రమము లేకుండా ఉండుటగాని చేయలేదు. అయితే మనయొక్క బోధలలో అనేకచోట్ల తప్పులు దొర్లుతుంటాయి. మన బోధలో ఒక తప్పు దొర్లినట్లయిన దానిని మనమ వెంటనే సరిచేసుకొని బోధించవలసియున్నది. ఆ విధంగా కాకుండా అహకారంతో దానిని మనం నిర్లక్ష్యంచేయకూడదు. అదేవిధంగా ఈలోక బోధకులు ఒకసారి చెప్పింది ఇంకొకసారి మార్చి చెప్తుంటారు. ఆవిధంగా కాకుండా ఎప్పటికప్పుడు మనలను మనం సరిచేసుకుంటే మన బోధ అభివృద్ధిచెంది మనకు మంచి అనుభవంరాగలదు.

## ఆయన వ్యక్తిత్వం:- His Character

మనం ఒక్కొసారి మన బోధలోని తప్పులను కప్పిపెట్టడమో లేదా కనపడకుండా చేయడమో చేసే స్వభావాన్ని కల్గిఉంటాము. కాని

మన యొక్క పరమగురవైన ప్రభువు తన యొక్క తిరుగులేని స్వభావ లక్షణములను తన అద్భుతమైన వ్యక్తిత్వాన్ని మనముందు ఉంచాడు. ఆయనలో పాపము ఉన్నదని ఎవరు కూడా రుజువుచేయలేరు. మన కొరకు ఆయన తన యొక్క దైవలక్షణాలను ఈ లోకములో ప్రదర్శించాడు.

**<u>పరిశుద్ధత:-</u>** చాలా నాటకీయంగా ఆయన దేవలయ ప్రదేశములో రూకలు మార్చువారిని రెండుసార్లు వెళ్ళగొట్టాడు. మొదటిగా ఆయన యొక్క మూడు సంIIల బహిరంగ పరిచర్యముందు యోహాను 2:13-22, రెండవదిగా పరిశుద్ధవారమునకు ముందుగా - మార్కు 11:15-19. దీనిద్వారా ఆయన పాపమును ఎటువంటి పరిస్థితులలోను సహించడని, సత్యవిషయంలో ఏమాత్రము తప్పడని రుజువు చేయబడినది.

**<u>ప్రేమ:</u>**- మన దేవుడు ప్రేమమైయున్నాడు. దీనిని తన అవతరణ ద్వారా, తన వాక్యము ద్వార, తన ఆలోచనల ద్వారా మరియు తన క్రియల ద్వారాకూడా తెలియపర్చాడు. తన స్వస్థతకార్యములన్నిటి ద్వారా దీనిని తెలియపర్చాడు. శిష్యులు ఈ విషయమును మరల మరల తిలకించారు. ఆయన యెరుషలేమును దర్శించినప్పుడు తనశత్రువుల విషయమై ఆయన దు:ఖించి, కోడి తన పిల్లలను రెక్కల క్రిందికి ఏలాగు చేర్చుకొనునో అలాగు ఎన్నోమారులు చేర్చుకొనుటకు ప్రేమతో ప్రయత్నించినా వారు ఒల్లకపోతిరి. మత్తయి 23:37. తన చివరి ఘడియలలో కూడా ఆయన తన పద్ధతిని ఏమాత్రము మార్చుకొనకుండా తన శత్రువుల విషయమై ప్రార్థించాడు. "తండ్రీ, వీరిని క్షమించుము."

మన ధ్యానంశములో ఈ రెండు లక్షణములలో సమతూకము చూడబోవుచున్నాము. నిజమైన ప్రేమ ఉద్దేశ్యము లేకుండా మనము ప్రజలకు ఎట్లుబోధించగలము. పరిశుద్ధత మరియు ప్రేమతో కూడిన బోధద్వారా మనము ప్రజలమనస్సులను అభ్యసించ గలము మరియు వారిహృదయాలలో మనబోధను ముద్రించగలము. తెలుపు చీకటికి ఎంతదూరమో అదేవిధంగా మనచేసే అపరాధములకు ఆయన పరిశుద్ధతకు అంతే దూరం ఉన్నదని మన బోధలలో ఆయన యొక్క పరిశుద్ధతను గూర్చి బోధించవలసియున్నది. ధర్మ శాస్త్రమును మరియు సువార్తను ఉపయోగించుకొని మన బోధలలో ఆయన పరిశుద్ధతను మరియు ప్రేమనుగూర్చి సరైనరీతిలో మనము బోధించాలి.

**<u>దీనత్వము:-</u>** ఇది ప్రభువు యొక్క మరియొక అద్భుత లక్షణము. తప్పిపోయిన సర్వమానవాళిని రక్షించుటకొరకు దేవుడే ఈభువికి దిగివచ్చుటయే ఆయన దీనత్వమునకు అర్థము. అయితే మనమేమి చేస్తున్నాము? పరిశుద్ధవారములోని గురువారమునాడు మేడగదిలో ఆయన తన శిష్యుల పాదములను కడుగుటద్వారా దీనత్వమునకు నిజమైన ఉదాహరణ మనకు బోధించినాడు. ఆయన స్వార్ధరహిత స్వభావమును మనం జ్ఞాపకం చేసుకొందాం. ఆయన అందరిని తన కంటే ఎక్కువగా భావించినాడు. ఫిలిప్పీ 2:1-8. మనం బోధించు నప్పుడు దీనిని మనము తెలియజేస్తున్నామా? అందరి కంటె తక్కువ స్థానాన్ని మనం తీసుకొంటున్నామా? నమ్మకముగా పనిని నిర్వహించు నమ్మకమైన దాసులుగా మనము ఉంటున్నామా? లూకా 22:27. లేక మనలను మనం గొప్పగా ఎంచుకొనుచున్నామా మరియు మన గురించి ఇతరుల పొగడ్తలు ఆశించుచున్నామా? ఆయన మాటలు ఆయన జీవితము ఒక్కటిగా ఉన్నది. దానిని అనుసరించుటకు కష్టపడదాం.

## <u>ధర్మశాస్త్రము మరియు సువార్త</u>:- Law and Gospel

ఆయన ధర్మశాస్త్రాన్ని బోధించునప్పుడు దాని తీవ్రత మరియు శక్తి ఎక్కడా తగ్గకుండా బోధించినాడు. మత్తయి 23:13-36 భాగాన్ని చదవండి మరియు ఈ భాగంలో వ్రాయబడిన "అయ్యో!" లను జ్ఞాపకం చేసుకొండి. వ్యభిచారపాపములో పట్టబడిన స్త్రీ ఉదాహరణలో ప్రభువు ధర్మశాస్త్రమును మరియు సువార్తను చక్కగా ఉపయోగించినాడు. యోహాను 8:1-11. ఈ రెండింటిని ఆయన సరైనరీతిగా వినియోగించినాడు. తాను చనిపోయి మూడవదినమున లేచుట ఆగత్యమని ప్రభువు చెప్పినప్పుడు దాని గురించి పేతురు అభ్యంతరకరముగా మాటలాడినప్పుడు, యేసు "వెనుకకు పొమ్ము సాతానా!" అని పేతురును ఖండించినాడు. మత్తయి 16:23. మరియు ఇంకొక పర్యాయము పేతురు తప్పు చేసినవారిని ఎన్నిమారుల క్షమించాలని మాట్లాడినప్పుడు యేసు ఏడు మారుల కాదుగాని డెబ్బది ఏళ్ళ మట్టుకని చెప్పినాడు. మత్తయి 18:21-22. ధర్మశాస్త్రమును సువార్తను మన ప్రభువైన బోధకుడు ఉపయోగించిన రీతిని జ్ఞాపకముంచుకొని మనము కూడా మన జీవిత కాలమంతా ఈ రెండింటిని సరైన రీతిలో ఉపయోగించుటకు ప్రయత్నించవలసియున్నది.

## <u>ఒకటి వెంట మరియొకటి</u>:- One on One

మన ప్రభువు తన బోధలో తీవ్రమైన మాటలు ఉపయోగించినాడుగాని అభ్యంతరకరమైన మాటలు వాడలేదు. విషయాన్ని సూటిగా హృదయంలోనికి చొచ్చుకొని పోవునట్లు చెప్పాడు. ఆయన తనగమ్యాన్ని చేరుకొనుటలో ఎటువంటి తంత్రమును ఉపయోగించలేదు. చేప నోటిలోని షెకెలు గురించిగాని, కట్టబడిన గాడిద విషయంలోగాని ఆయన సూచనలు సూటిగాను గురి తప్పనివిగాను ఉన్నవి. ప్రార్థన గురించి ఆయనను అడిగినప్పుడు, ఆయనచెప్పిన పరలోక ప్రార్థన ఆయన చేయు బోధలకు ఖచ్చితముగా సరిపోయినది. "వెళ్ళి నీ ఆస్తిని అమ్మి బీదలకిమ్ము" అని ధనవంతుడైన అధికారికి చెప్పుటకు ఆయన ఏమాత్రము వెనుకంజ వేయలేదు. లూకా

18:22. ఉన్నతమైన బోధకునిగా, ఇతరులకు తెలియని విషయాన్ని వారికి చెప్పాలన్నప్పుడు, వారికితెలిసిన విషయాన్ని ఉపయోగించి దానిద్వారా ఆతెలియని విషయాన్ని వివరిస్తాడు యేసు. నికోదేము ఉదాహరణలో బాప్తిస్మం గురించిఇలాగే స్పష్టం చేశాడు, అయితే నికోదేము వెంటనే బాప్తిస్మం తీసుకొకుండా తరువాత దినాలలో బాప్తీస్మం తీసుకొన్నాడు. సందర్భాన్ని యేసు బాగుగా గమనించి తన బోధలకు ఆ అవకాశాన్ని వినియోగించి సూటిగా గురిని చేధించి విజయాన్ని సాధించేవాడు. అటువంటి కొన్ని ఉదాహరణలను ఇప్పుడు మనం గమనిద్దాం.

<u>లూకా 19:1-10</u>

నీతికొరకు ఆకలిదప్పులు గలవారిని కలుసుకొనుటకు మనం ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తాము. అనేకులు జీవితంలో ఎదురయ్యే అనేక చిక్కు ప్రశ్నలకు జవాబులు పొందుకొనుట కొరకు తప్పుడు స్థలాలలో వెదకుచు, జవాబులు దొరకక, ఒకవేళ దొరికినా ఆజవాబులు అర్థంకాక తికమక పడువారు ఉన్నారు. తమ హృదయాలలోనే ఆ చిక్కు ప్రశ్నలకు సమాధానాలు ఉన్నా, వారు తమ హృదయాలను పరిశీలించుకొనరు. వారి మనస్సాక్షి వారితప్పులగురించి వారితో మాట్లాడుతున్నా, వారు దానిని అర్థంచేసుకొనలేక తమ హృదయాలను మరియు జీవితాలను శూన్యం చేసుకొనుచున్నారు.

జక్కయ్య ఉదాహరణలో, ఇతరులు తనగురించి తనవెనుక ఎంత చెడుగా మాట్లాడుకొంటున్నది జక్కయ్యకు తెలుసు. ఇది గత కొంతకాలంగా జరుగుచు జక్కయ్య హృదయాన్ని వేధిస్తూ ఉన్నది. తన యొక్క సంపదగాని, సమాజంలో ఉన్న గొప్ప సుంకపు గుత్తదారుడు అను పదవిగాని, జక్కయ్యకు శాంతిని ఇవ్వలేకపోయాయి. ఆయన స్వంతవారే ఆయనను బహిరంగంగా పాపులతో జతకలిపి కించపర్చారు. క్రిందివారు మొదలుకొని రోమా అధికారులు వరకు సుంకపుదారులను తీవ్రంగా అసహ్యించుకొనుట జక్కయ్యకు తెలుసు. తన పదవిని అడ్డం పెట్టుకొని ఎన్నిసార్లు ప్రభుత్వాన్ని ప్రజలను మోసగించినది జక్కయ్యకు తెలుసు. ఈ విషయమే తరువాత జక్కయ్య ప్రభువు దగ్గర ఒప్పుకున్నాడు. ప్రభువు వచ్చునప్పటికి ఇటువంటి హీనమైన స్థితిలో జక్కయ్య ఉన్నాడు. ఆదారిలో ప్రభువు యొక్క రాక సామాన్యమైనది కాదని జక్కయ్య తలంచాడు. అన్నిటికంటే, ఎవరిచేత ప్రేమింపబడని ఒంటరి మరియు దీనస్థితిలో జక్కయ్య ఉన్న సందర్భాన్ని యేసు గమనించి ఆ సందర్భాన్ని వాడుకొని తన ప్రేమను అతనికి పంచి అతనిని ప్రభువు గెలిచాడు. కనుకమనముకూడా ఈవిధంగా ఆత్మలను గెలవాలనే ఉద్దేశ్యంతోనే ప్రభువు తన సేవలోనికి మనలను పిలిచినాడు. ఆయన ప్రేమను అనేకులకు పంచేటువంటి సందర్భాల లోనికి ప్రభువు మనలను పంపుచున్నాడు. మన జీవిత ప్రయాణమార్గంలో అనేకసార్లు ఆత్మలను రక్షించు ఇటువంటి గొప్ప అవకాశలను దేవుడు మనకు ఇస్తున్నాడు. ప్రభువు తన తలను పైకెత్తి ఉద్దేశ్య పూర్వకంగానే జక్కయ్యతో మాట్లాడుచున్నాడు. ఆ గొప్ప ఉద్దేశ్యంతోనే జక్కయ్యను అందుకొని మనకు మాదిరిగా ప్రభువు నిలిచాడు.

జక్కయ్యమీద మాత్రమే ప్రభువు తన దృష్టిని కేంద్రీకరించాడు. అందరిచేత సర్వసాధారణంగా ద్వేషింపబడిన జక్కయ్యమీద యేసు దయగల చూపు పడినది. ప్రభువునకు ప్రతి ఆత్మకూడా ఎంతో విలువైనది. పాపులను రక్షించుటకే ప్రభువు ఈ లోకమునకు వచ్చింది. ఇదిగో ఇక్కడ ఒక దీనస్థితిలో ఉన్న పాపిని ప్రభువు కనుగొన్నాడు. ప్రేమదొరకక జక్కయ్య అల్లాడుతున్న సందర్భాన్ని ప్రభువు చక్కగా ఉపయోగించుకొన్నాడు. మానవ ఊహకు అందనిది దేవుని ప్రేమ. జక్కయ్యలాంటి వారియెడల మనము మన ప్రభువుకు మాదిరిగా మన ప్రేమను పంచాలేకాని వారిని అసహ్యించుకొనరాదు. ఈ రీతిగా మనం చేస్తున్నామా? మనకు అపకారం చేస్తున్నవారియెడల మనం అపకారమే చేస్తున్నాముకాని ప్రేమను పంచి ఉపకారం చేస్తున్నామా? మన బద్ద శత్రువులు గురించి కూడా మనం ప్రార్థించాలనేది, దేవుని ప్రేమయొక్క అర్థం. చెడుకు బదులుగా మంచిని పంచాలనేదే దేవుని ప్రేమకు అర్థం. ద్వేషించబడిన వారియొడల మరియు ప్రేమింపబడని వారియెడల మన దృష్టిని కేంద్రీకరించాలనేదే దేవుని ప్రేమకు అర్థం. జీవితమనే నావలో పాపమనే లోకమనే చీకటి సముద్రంలో, దారితెలియక, దిక్కుతోచక, నావ కోలలు (త్రాళ్ళు) తెగిపోయి, చుక్కానిలేక కొట్టుకుపోతున్నవారు కొకొల్లలుగా ఉన్నారు. అటువంటివారిదగ్గరకు మనము సువార్త అను చుక్కాని కోలలతో వెళ్ళ వలసియున్నది. తనదారిని తాను వెళ్ళిపోయే ఉదేశ్యాని ప్రక్కన పెట్టి, (ఎవరికి ఇష్టం ఉన్నా లేకపోయినా) జక్కయ్యను కలునుకొని, ప్రేమతో అతని ఇంటికి కూడా ప్రభువు వెళ్ళడమనేది దేవుని అద్భుత ప్రేమకు నిదర్శనం. ఈ వేషధారి లోకమునకు అర్థంకాని గొప్ప అపూర్వవిషయమిది. ఇటువంటి సందర్భాలను మనంకూడా కనుగొని వాటిని దేవుని వాక్య సహాయంతో ఎదుర్కొనుటకు ప్రయత్నించాలి.

ప్రభువుయొక్క ఈ ప్రయత్నంలో వచ్చిన ఫలితం చూడండి. "అతడు తర్వగా దిగి సంతోషముతో ఆయనను చేర్చుకొనెను." ఈ సందర్భంలో యేసు చూపించిన ప్రేమకు గొప్ప ఫలితం ఒక పాపి రక్షణ దొరికి అతడు విశ్వాసిగా మారాడు. ఈ సందర్భంగా యేసు యొక్క స్పందన, "నేడు ఈ ఇంటికి రక్షణ వచ్చియున్నది." ప్రభువుయొక్క ప్రేమకు ఫలితంగా మారుమనస్సుపొంది విశావ్వసిగా మారిన జక్కయ్యయొక్క స్పందన చూడండి. "ఇదిగో ప్రభువా, నా ఆస్తిలో సగము బీదలకిచ్చుచున్నాను, నేనెవనియొద్దనైనను అన్యాయముగా దేనినైనను తీసికొనినయెడల అతనికి నాలుగంతలు మరల చెల్లింతును." తిరిగి చెల్లించాలనే ధర్మశాస్త్రకట్టడలను కూడా జక్కయ్య చక్కగా అమలుపరచుట ఇక్కడ మనము చూస్తున్నాము. అదే జీవముగల క్రీస్తుయొక్క సువార్త శక్తి. క్రీస్తు

కేవలము జక్కయ్య ఇంటిలోనే కాదు గాని, జక్కయ్య హృదయంలోకూడా ఉన్నాడు. ఈ జక్కయ్యను యేసు ఎదుర్కొను ఇతివృత్తంలో కేవలం ఇంతవరకే వ్రాయబడినను, ఈ వృత్తాంతంలో మనకు కనబడని విషయం ఇంకొకటి ఉంది. అదే దేవుని ప్రేమ. అందరిచేత ద్వేషింపబడిన ఒక పాపి సాక్షత్తు దేవునిచేత ప్రేమింపబడుట అనునది ఇక్కడ కనబడుచున్నది. దేవుని సంఘము అనునది కేవలము సమాజంలో గొప్పవారి కోసంకాదు. ఎన్నికలేని, తృణీకరింపబడిన ఒక వ్యక్తి మందిరంలో నీ ప్రక్కన కూర్చొని ఉండుట అనునది నీవు ఎన్నిసార్లు గమనించినావు? నశించినదానిని వెదకి రక్షించుటకు యేసు ఈలోకములోనికి వచ్చియున్నాడు. లోకముచేత తృణీకరింపబడినవారిపై మన సేవా దృష్టి ఉండునట్లు మనం పార్థించినట్లయిన వారి హృదయంలో ఒక నిరీక్షణ కలిగి మన బోధకు వారు చెవియొగ్గగలరు మరియు రక్షింపబడ గలరు. ఈ ఉదాహరణలో ప్రభువు ద్వారా మనం నేర్చుకొనవలసినది ఏమంటే అటువంటి దైవప్రేమ లక్షణం మనంకూడా కలిగి ఉండాలి. అప్పుడే గొప్పఫలితం రాగలదు.

<u>లూకా 7:36-50:-</u>
ఈ జీవితంలో అనేకులు క్రైస్తవ మతంపై గౌరవంగలిగి ఉంటారుగాని మన ప్రభువును నమ్మరు. ఈ భాగంలోని ఒక పరిసయ్యుడు ప్రభువుయెడల గౌరవం కలిగి ఉన్నాడు. తన ఇంటికి ప్రభువును ఆహ్వానించాడు మరియు విందు చేశాడు. అదేవిధంగా ఈ భాగం ముగించబడినది, కాని అతనిలో రక్షణ విశ్వాసం మాత్రం కలుగలేదు. సీమోను అను ఈ పరిసయ్యుడు తన మనస్సులో ప్రభువు అసలు ప్రవక్తేనా అని అనుమానపడినాడు. (వచనం 39)

సీమోను తన మనస్సులో అనుకొనినది ప్రభువు గ్రహించినాడు. అందుకే అతనికి ఒక అప్పుఇచ్చువాడు మరియు ఇద్దరు ఋణస్థుల కథను వివరించినాడు. ఈ కథలో ఆ ఇద్దరు ఋణస్థులు పాపులుగా ఉన్న సీమోను అను పరిసయ్యుడు మరియు పాపాత్మురాలైన స్త్రీ. పరిసయ్యులకు సహజంగా ఉండు స్వనీతిని ఈ సీమోనుకూడా కలిగిఉన్నాడు. నీకంటే నేను నీతిమంతుడను అను మనస్తత్వమే పరిసయ్యులది. ఈ స్త్రీ ఎవతెయో ఇది పాపాత్మురాలు అని సీమోను తనలో అనుకొనుటద్వారా దీనిని ప్రదర్శించాడు. హృదయాలను పరిశీలించు ప్రభువు దీనిని గమనించినాడు. సీమోను స్వనీతిని కలిగిఉన్నా, ప్రభువు మాటలను ఆలకించాడు. సీమోను తన తప్పు తాను తెలుసుకొనే రీతిలో ప్రభువు ఇక్కడ ప్రవర్తించాడు. సీమోను పాపాన్ని ప్రభువు ఖడించలేదు మరియు మారుమనస్సు పొందమని ప్రభువు సీమోనును ఆజ్ఞాపించనూలేదు. దానికి బదులుగా ఒక ప్రశ్నకు తప్పనిసరిగా సీమోను సమాధానం చెప్పుటకు నిర్ణయించుకొను లాగున ప్రభువు ఒక కథను వివరించాడు. ఈ కథలో ప్రశ్నేమంటే, వీరిద్దరిలో ఎవడు అతని ఎక్కువగా ప్రేమించును, ఐదు వందల దీనారములు అప్పుతీసుకున్నవాడా లేక ఏబది దీనారాలు అప్పు తీసుకున్నవాడా? ఐదు వందల దీనారాలు అప్పుఉన్నవాడే ఎక్కువగా ప్రేమించును అని సీమోను జవాబిచ్చాడు. ఇటువంటి పద్ధతి కాకుండా, సవాలు చేసే పద్ధతిలో సీమోను ఖచ్చితంగా తన తప్పును తెలిసికొని మారాలి అని వత్తిడి చేసినట్లయిన సీమోను హృదయం సిగ్గుతో అవమానంతో నిండిపోయేది. కాని ప్రభువు అపద్ధతి ఉపయోగించలేదు. ఈ సందర్భంలో సీమోను మారాడో లేదో మనకు తెలియదు గాని, దేవుని ఆత్మ సీమోనును ఈ చిన్న చక్కని కథ ద్వారా వెంటాడిందనేది వాస్తవం. ఆ తరువాతైన సీమోను మారుమనస్సు పొంది యుండాలి. ఈ ఉదాహరణను బట్టి మనం ఏమి నేర్చుకుంటున్నామంటే, మన బోధలయెడల గౌరవంగలిగి, మనం చెప్పేమాటలయందు ఆసక్తి కలిగిన వారియెడల మనం ప్రభువు మాదిరిగా వారిని మన మాటలతో ఆలోచింపజేసి తమ స్థితిని గుర్తింపజేయగలిగిన యెడల వారు మారుమనస్సు పొందుకొనుటకు ఎంతో అవకాశం కలదు. వాస్తవానికి పరిసయ్యుల స్వనీతి మరియు వేషధారణ బ్రతుకు అనునది ఎంతో అసహ్యకరమైనది.

మన బోధలను వినుటకు ఆసక్తి చూపిస్తున్న ఇటువంటి వారికి సువార్తను బోధింపకుండా వారిని అందరితోపాటు మనంకూడా అసహ్యించుకొనిన యెడల మనకు స్నేహితులుగా మారవలసినవారిని చేజేతులా దూరం చేసుకోవడమే అవుతుందికదా? తదుపరి ప్రభువు సీమోనులో లేని ఆతిధ్య లక్షణాలు పాపాత్మురాలైన స్త్రీలో కలవని, ఆమె ఏవిధంగా కన్నీరుకార్చి ఆ కన్నీటితో ప్రభువు పాదములను కడిగి తన తలవెంట్రుకలతో ఆ పాదములను తుడిచి పాదములను ముద్దుపెట్టుకొని నూనెతో ప్రభువు తలను అభిషేకించిన విధానాన్ని సీమోనుకు అర్థమగురీతిలో వివరించినాడు.

నిజమైన ప్రేమనుండే పాపక్షమాపణ బయలుదేరుననే సత్యాన్ని ఈ పాఠంద్వారా ప్రభువు సీమోనుకు చక్కగా నేర్పాడు. ఏవరీయన? ఈయన పాపములనుకూడా క్షమించుచున్నాడే అని ఆశ్చర్యపడిన వారిలో సీమోను ఉన్నాడో లేడో మనకు తెలియదు. కాని సీమోను హృదయంలో మాత్రం యేసు ఆ స్త్రీయొక్క పాపములను క్షమించిన దృశ్యం ముద్రించబడినది. ఆతరువాత దీనిని గురించి సీమోను చాలా దినాలు ఆలోచించిఉండాలి. అదేవిధంగా మనం బోధలను ప్రజల హృదయాలలో ముద్రించగలిగినప్పుడు వారుదాని గురించి చాలా దినాలు ఆలోచించు కొనుటకు అవకాశం ఇచ్చినవారం అవుతాము. సీమోను విషయంలో యేసు వివరించిన మాటల ద్వారా పరిశుద్ధాత్ముడు సీమోనును తనపాపముల విషయమై ఆలోచింప జేయుటకుపురికొల్పినాడు. పాపాత్మురాలైన స్త్రీకి బోధించిన సువార్తను సీమోను తనచెవులారా విన్నాడు కనుక అదిఅతని హృదయంలో కూడా ముద్రించబడినది. ప్రభువు తనబోధలో ఏవిధంగా కచ్చితంగా ఉన్నాడో అదేరీతిగా మనంకూడా మన బోధలో స్పష్టతను కలిగి ఉండాలి. ప్రభువు ఈ కథను వివరిచిన రీతిగానే మనంకూడా మనబోధ ఇతరులకు సులభంగా అర్థమగురీతిలో చెప్పవలసియున్నది. లేఖనాలలోనుండి అనేకవిషయాలను మనం తీసుకొనవచ్చు లేదా మన నిత్య జీవితంలో ఎదురయ్యే అనేక సంఘటనలను కూడా తీసుకొని మన బోధలో చెప్పవచ్చు. మనకు ఎదురయ్యే వివిధరకాల

మనుష్యులకు సరిపోయే రీతిలో బాగా అలోచించి ఈ ఉదాహరణలను మనం ఎంపిక చేసుకొనవలసియున్నది. అనుభవంద్వారా చివరకు మనం పరిపూర్ణతను సాధించగలం.

మార్కు 12:28-34:-

ఆయనను తమ ప్రశ్నలతో చిక్కుపరచుటకు పంపబడిన కొంతమంది పరిసయ్యులతోను హెరోదీయులతోను ప్రభువు మాట్లాడి వారికి ఎలా జవాబిచ్చినాడో మార్కు ఈ భాగంలో పొందుపరచినాడు. పరిసయ్యులు మరియు హెరోదీయులతోపాటు వచ్చిన ఒక శాస్త్రి ప్రభువు జవాబుటకు ఎంతో సంతోషించినట్లుగా ఈ భాగంలో ఉంది. ఆ శాస్త్రీ పరిసయ్యుల మరియు హెరోదీయుల యొక్క బోధలతోను వారి వ్యవహారంతోను ఏమాత్రం సందేహం లేకుండా విబేధించినాడు. యేసులో స్నేహపూరితమైన ఆత్మను ఆ శాస్త్రీ చూశాడు. ప్రభువు యొక్క జవాబులలోని జ్ఞానాన్ని అతడు చూడలేదుగాని ఆ జవాబులలో ఇమిడియున్న సత్యాలు ఆ శాస్త్రీని ఆకట్టుకొన్నాయి. అందుకనే తన సందేహాలను నివృత్తి చేసుకొనుటకొరకు అతడు యేసుకు తిరిగి ప్రశ్నను వేస్తున్నాడు. ఆ ప్రశ్నకు యేసుచెప్పిన సమాధానం అతడి అనుమానాన్ని నివృత్తి చేసింది. అందువలన ఆ శాస్త్రీ ప్రభువుతో ఏకీభవించినాడు. యేసులోని కొన్ని విషయాలు ఆ శాస్త్రిని ఆకర్షించినవి. ఆ శాస్త్రికి ధర్మశాస్త్రం బాగుగా తెలుసు కాని, సువార్త ఇంకా తెలియదు. ప్రభువు పలికిన జ్ఞాన యుక్తమైన జవాబులు ఆ శాస్త్రీని యేసు వైపు ఆకర్షించినవి. ఒక్కోసారి, మన జీవిత సాక్ష్యలే ఇతరులను ఆకర్షించగలవనే సత్యాన్ని మనం గ్రహించాలి. మన జీవిత సాక్ష్యలను గూర్చి ఇతరులు మనలను అడుగుటకు అవకాశంఉంది. కాబట్టి వారితో పంచుకొనుటకు సిద్ధంగా ఉండాలి. అంతేకాకుండా ఇతరులను ఆకర్షించగలిగే అనేక చక్కటి విషయాలు కూడా మనలో ఉండవచ్చు. మనం చేయు మంచికార్యాలు కూడా ఇతరులను మన దగ్గరకు ఆకర్షించవచ్చు. కాని మనం మంచికార్యాలు చేస్తున్నామా? దేవుని వాక్యంలోని ఉన్నత ప్రమాణాలకు అనుగుణంగా ఏమాత్రం రాజీపడకుండా మనం నిజాయితీగల వ్యక్తిత్వంతో ఉంటున్నామా? రబ్బియైన యేసు జీవితం దీనికి ఎంతో మాదిరికరం. ఒకటి మాత్రం వాస్తవం. చెడుతనంఅనేది ఇతరులను ఆకర్షించలేదు పైగా వారిని దూరం చేస్తుంది. చెడుతనం అనేది ఇతరులను ఏలా ఆకర్షించగలదు? చెడుతనం అనేది ఎటువంటిదో మనందరికి తెలుసు. చెడుతనం గురించి ఎవరు విచారణచేయరు గదా. చెడుతనంతో ఆకర్షించుట అనేది కేవలం ప్రస్తుత లోకంలో కనబడుచున్న సహజ మార్గం.

మనలను విచారణ చేయువారిలోను మనలోను కొన్ని ఉమ్మడి లక్షణాలు లేదా ఉమ్మడి అభిప్రాయాలు ఉంటాయనేదానిలో ఏటువంటి సందేహంలేదు. వాటిని మనం ఆధారంచేసుకొని వారితో మన సంబంధాలను మెరుగు పరచుకొని వారికి దేవుని వాక్య బోధను చేయాలి. ఇది కూడా గుర్తుంచుకోదగిన విషయం. స్వార్ధంతోను, స్వార్ధపూరిత మనస్సులతోను మరియు స్వార్ధంతో కూడిన ఆలోచనలతో నిండిన ఈ రోజుల్లో నిజదేవుని గూర్చి నిజాయితీతో విచారణ చేయువారు చాలా అరుదుగా ఉంటారు. అటువంటి వారిని మనం దూరంచేసుకోకూడదు. ఎందుకంటే క్రీస్తు వారందరికొరకు మరణించాడనేది మనం గ్రహించి ఇటువంటి వారికొరకు ఆసక్తితో చూపించవలసియున్నది. ఇది క్రీస్తు ప్రేమలో భాగంకాదా?

ఈ వాక్యభాగంలో యేసుతో మాట్లాడిన శాస్త్రి ఆయన వైపు ఆకర్షితుడైనట్లుగా ఉంది, మరియు అందుకే యేసు ఆ శాస్త్రితో ఈ విధంగా మాట్లాడాడు. "నీవు దేవుని రాజ్యమునకు దూరముగా లేవని అతనితో చెప్పెను." దాదాపుగా ఆ శాస్త్రి రక్షణ పొందుకొనుటకు అతి సమీపమునకు వచ్చియున్నాడు. సువార్తకు అచ్చియున్న చోట మనమెందుకు సువార్తను ప్రకటించకూడదు? ఒకసారి మనం ఆ శాస్త్రి గురించి ఊహించుకొందాం. ఖచ్చితంగా అతడు యేసుతో మరి యొకసారి కలుసుకొని ఉంటాడు, ఆ సందర్భంలో అతడు రక్షణ పొందుకొని ఉంటాడని భావిద్దాం. ఈ భాగంలో మనం గమనించవలసిన ఇంకొక విషయమేమనగా, యేసు అతనిని మెచ్చు కొనుట. ఎవరైన మన బోధలను చక్కగా వినుటకు ఆసక్తి చూపినప్పుడు వారిని మనం మెచ్చుకొనుటలో తప్పులేదు. వాక్యాన్ని విని దానికి లోబడిన వారిని మెచ్చుకొనుటలో తప్పులేదుకదా! ఈవిధంగా నిజాయితీగా వారిలోని సుగుణాలను మనంవారికి తెలియ జెప్పినప్పుడు వారు ఇంకా శ్రద్ధతో వాక్యానికి లోబడియుండగలరు. ఇక్కడ మనప్రభువు ఇదేవిధంగా ఆశాస్త్రిని మెచ్చుకొని దేవునిరాజ్యానికి అతడు దగ్గరవుచున్నాడని చెప్పి అతనిని మెచ్చుకొనెను. బోధించుటకు మనం ఆత్మలను వెదకుదాం, ప్రతిరోజు దేవుని చిత్తం నెరవేర్చుటకు జీవిద్దాం. ఫలితంగా అనేకులు మన మంచి పనులు చూచి, మనతో చేరి ఏకీభవించి ఆయన కృప కొరకు దయ కొరకు ఆయనకు ప్రార్ధనచేసి ఆయనను మహిమపరచుటకు అవకాశము ఉన్నది.

యోహాను 8:1-11

ఈ భాగంలో వ్యభిచార నేరంపై బహిరంగంగా పట్టబడిన స్త్రీ గురించి ఉంది. ఆరీతిగా పట్టబడిన అస్త్రీయొక్క హృదయం ఏరీతిగా ఉండునో మనం ఊహించగలం. ఇటువంటి వ్యభిచార పాపమునకు రాళ్ళతో కొట్టి చంపుటయే సరైన శిక్షఅని ఉన్నది. ఈ శిక్ష అమలు పరచబడకముందు అనేకులు అమెగురించి దూషించడం, అవమానకరంగా మాట్లాడటం జరుగుతుంది. ఇది భరించడం ఇంకా కష్టం. ఇటువంటి అవమానకరమైనదూషణ మాటలు భరించాలంటే చాలా కఠినమైన హృదయం కలిగిఉండాలి. ఇప్పుడు ఆమె మీద భయంకరమైన తీర్పు పడుటకు సిద్ధముగా ఉన్నది. ఆ పాపియైన స్త్రీని ప్రభువు ముందుకు ఈడ్చుకు వచ్చిన ఆ పరిసయ్యుల వేషధారణను ప్రభువు ముందుగానే గ్రహించినాడు. ప్రభువు వారికి ఒక పాఠాన్ని నేర్పుటకు నిశ్చయించుకొనినాడు.

వారికి పాఠంనేర్పడంతోబాటు, ఈ స్త్రీకి విడుదల కలిగేవిధంగా ప్రభువు ఒక గొప్ప ఆలోచనచేసి అమలుపరచినాడు. దాని ఫలితంగా చిన్నవారినుండి పెద్దవారివరకు ఒక్కొక్కరు అక్కడి నుండి జారుకోవడంతో ఆమెచుట్టూఉన్న శిక్షఅనే చీకటి క్రమక్రమంగా తొలగిపోసాగింది. అహా! ఎంత గొప్ప విడుదల అ స్త్రీకి. అయినా ఆమెకు తన పాపం గురించి తెలును దానికి శిక్ష ఉన్నది అని కూడా ఆమెకు తెలుసు. కారణం ఆమెను శిక్షించుటకు అర్హుడైన వ్యక్తి అక్కడ ఉన్నాడు ఆయనే ఏ పాపములేని యేసు. "నిన్ను ఏవరునూ శిక్షించలేదా" అని ప్రభువు అడిగినప్పుడు "లేదు ప్రభువా!" అని ఆమె సమాధానమిచ్చింది. అమె ప్రభువా అని యేసును సంబోధిస్తున్నది అనగా, ఆమె ప్రభువును రక్షకునిగా మంచి బోధకునిగా గౌరవపూర్వకంగా అంగీకరించింది అని అర్థం. నేనును నీకు శిక్ష విదింపను అని ప్రభువు సువార్తను ఆమెకు చాటాడు. అంతేకాకుడా విశ్వాసము యొక్క విధేయతను అమెకు బోధించి ఇక పాపము చేయకుమని అమెతో చెప్పెను. హృదయాలను చదవగలిగిన యేసు పశ్చాత్తపముతో కూడిన ఆమె హృదయాన్ని యేసు తెలుసుకున్నాడు.

అయితే మనం ఇతరుల హృదయాలను తెలుసుకొనలేము గనుక వారు మాట్లాడు దానినిబట్టి వారి మనస్సు తెలుసుకొని మనం ముందుకు వెళ్ళవలసియున్నది. ఏవిధంగానైనా సరే అపాత్రులైన మానవులయెడల ప్రభువుయొక్క ప్రేమను దయను ఇతరులకు బోధించుటయే మన కర్తవ్యం. అదే మన ఆహారమును పానమునై యున్నది. ధర్మశాస్త్రము ప్రకారము శిక్షించబడవలసిన ఈ స్త్రీ, క్రీస్తు ద్వారా రక్షించబడినది కారణం, ధర్మశాస్త్రముయొక్క నెరవేర్పు ఆయనే. మనం కూడా ధర్మశాస్త్రమును అవసరమైనచోట్ల మాత్రమే వాడుతూ ఎక్కువగా క్రీస్తు సువార్తను తెలియజేయు కృపగురించి బోధించవలసియున్నది. 12వ వచనములో ప్రభువు చెప్పినట్లుగా మనము లోకముతో మాట్లాడవలసియున్నది. "నేను లోకమునకు వెలుగును, నన్ను వెంబడించువాడు చీకటిలో నడువక జీవపు వెలుగుగలిగి యుండును."

యోహాను 4:7-39

ఈ భాగములో వివరించబడిన ఉదాహరణను ఎక్కువమంది ధ్యానించుటకు ఇష్టపడుదురు కారణం ఈ ఉదాహరణలో అటువంటి సాక్ష్యం ఉంది. ఈ భాగములో ప్రభువు సమరయ స్త్రీతో ఎంతో విస్తారముగా మాట్లాడినాడు. ఈ ఉదాహరణ ముగింపులో తక్షణ ఫలితం లభించింది కనుక దీనిని ధ్యానించుటకు అనేకులు ఇష్టపడుదురు. ఈ భాగములో ధర్మశాస్త్రము మరియు సువార్త చక్కగా ప్రస్తావించబడినవి. తన పరలోక రాజ్యంకొరకు మన ప్రభువు సువార్త అను వలను ఏవిధంగా విసరి ఆత్మలను పట్టుచున్నాడో ఇక్కడ మనము చూడగలము. ఇందులోని ప్రాముఖ్యమైన విషయమేమంటే ఆ సమరయ స్త్రీ సువార్తను విసుటకుగాని యేసును చూచుటకుగాని ఆయన మాటలను విసుటకుగాని ఏమాత్రము ఆసక్తిలేనటువంటిది. కాని ప్రభువు ఆమెకొరకు వచ్చియున్నాడు. దాహమునకు నీరిమ్మని ప్రభువు ఆమెను అడుగుట ద్వారా ఈ ఆత్మలను పట్టు కార్యక్రమము ప్రారంభమైనది. ప్రభువు ఈ సంభాషణను ఆసక్తికరంగా ప్రారంబించి ముందుగా భౌతిక అవసరతలను గురించి మాట్లాడుతు క్రమంగా దీనిని ఆత్మీయ అవసరతల వైపునకు మళ్ళించాడు. ఇక్కడ ప్రభువు చూపిన ఈ శైలిని ఖచ్చితంగా మనము నేర్చుకొనవలసి యున్నది. నిర్జీవంగా కొనసాగుతున్న సంభాషణను ఆత్మీయ సంభాషణగా ఎలా మలచాలో మనకు అనేకసార్లు బోధపడదు. దాహంకొరకైన ఆయన అభ్యర్ధన అమెలోని సంకోచాన్ని తొలగించింది. ఆమె కేవలం ఒక హీన స్త్రీయే కాకుండా యూదులు అసహ్యంచుకొను సమరయ జాతికి చెందినది. అయినాకాని ప్రభువు ఆమెతో మాట్లాడుటకు ఏమాత్రము వెనుకాడలేదు. ప్రభువు ఆమెను ఏమాత్రము తక్కువ దానిగా చూడలేదు. కారణం దేవునికి అందరూ ఎంతో విలువైనవారు. ఒక్క పాపి మారుమనస్సు పొందుట ద్వారా పరలోకంలో ఎంతో సంతోషం కలుగుతుంది. ఎవరు ఎటువంటివారైనాగాని సర్వమానవులు రక్షణపొందుకోవాలని దేవుని ఉద్దేశ్యమైయున్నది. ఇది మనస్సునందు ఉంచుకొని ప్రభువు ఆమెతో సంభాషణను ప్రారంభించినాడు. మనం ఇతరులకు బోధించునప్పుడు ఈవిధంగా ఉంటున్నామా? "ఇప్పుడు కూర్చుని ముందు నామాటలు వింటారా లేదా" అనే పద్ధతిలో ఉన్నామా? సిద్ధాంతాలను నూరిపోస్తున్నామా లేదా ఆత్మలకు ఆదరణకరంగా మాట్లాడుచున్నామా?

ఇహలోక జలంతో మొదలుపెట్టిన యేసు తన సంభాషణను జీవజలములవైపు మరల్చినాడు. మన అనుదిన పరిసరాలలో మనం నిత్యం మనం చూచే అనేక ఉదాహరణలను ఆత్మీయంగా మరల్చగలగాలి. అందరికి బాగుగా తెలిసిన మరియు పరిచయమైన ప్రకృతి సంబంధమైన ఉదాహరణలను ప్రభువు తీసుకొని వాటిని చక్కగా ఆత్మీయంగా మార్చినాడు. పొలములోని లిల్లీ పుష్పాలు, గాలిలో ఎగురు పక్షులు మొదలగునవి దేవుని సంరక్షణలో చక్కగా సాగుచున్నవి. ఈలోకంలో మనకు కాపరిగావచ్చి మనలను సంరక్షిస్తున్న యేసును చూస్తే సర్వసృష్టిని సంరక్షిస్తున్న దేవదేవుడు గుర్తుకువస్తున్నాడు. రొట్టె, ద్వారము, చేపలుపట్టుట మొదలగు అనేక ఇహలోక విషయాలను ఉపయోగించి యేసు తన ఆత్మీయ సత్యాలను వెల్లడించాడు. మనం ఎందుకు ఈలాగున చేయలేక పోవుచున్నామంటే, మన మనస్సులను సరైనరీతిగా ఆత్మీయ సత్యాలపై కేంద్రీకరించలేక పోవుటనుబట్టి. మనస్సులో అనేక విషయాలు తిరుగుతూఉంటే, మనబోధక కావలసిన సరైన ఉదాహరణలు మరియు ఉపమానాలు ఎలా మనకు తట్టగలవు? ఈ వృత్తాంతంలోనే ఇంకొక ముఖ్యవిషయం ఏమంటే, ధర్మశాస్త్రం ఉపయోగించి ఆయన సమరయ స్త్రీయొక్క పాపమును ఖడించి, ఆమె మనస్సును పరలోకంవైపు మరల్చాడు. "పెనిమిటిలేడని నీవు చెప్పినమాట సరియే, కాని నీకు అయిదుగురు పెనిమిట్లుండిరి. ఇప్పుడు ఉన్నవాడు నీ పెనిమిటి కాడు, సత్యమే చెప్పితివనెను." ఇది ఎంత భయంకరమైన పాపమో ఆమె గ్రహించునట్లు యేసు తెలియజెప్పాడు. పాపశరీరంలో మనము ఉన్నాము గనుక పాపముచేస్తుకూడా గ్రహించలేని స్థితిలో ఉంటాము. ఎవరైనా ఈ పాపం

నిమిత్తం రాబోవు తీర్పును గురించి హెచ్చరించినప్పుడు మాత్రమే మనం ఎంతో ఘోరమైన స్థితిలో ఉన్నామో గ్రహించగలం. యేసు యొక్క హెచ్చరిక ద్వారా తాను ఎటువంటి ఘోరస్థితిలో ఉన్నదో ఆమె గ్రహించింది. ఇతరుల పాపాన్ని మనం తెలియజెప్పునప్పుడు ప్రేమతోను వారిని హెచ్చరిస్తు సున్నితంగా తెలియజెప్పాలి. ఇటువంటి సందర్భంలో ఒక్కొక్కసారి ధర్మశాస్త్రం ఉపయోగించవలసి రావచ్చు. కొంచెం కఠినంగా కూడా ఉండవలసి రావచ్చు. అయితే ఇక్కడ ప్రాముఖ్యమైన విషయం ఏమంటే, ప్రభువు ఏరీతిగా ఆమెను వ్యక్తిగతంగా కలుసుకొని హెచ్చరిక ఇచ్చినాడో అదేవిధంగా మనం కూడా ఇతరుల పాపాల గురించి వ్యక్తిగతంగా ప్రేమతో హెచ్చరించవలసి యున్నది. ఆమెతనకున్న మతపరమైన జ్ఞానాన్ని యేసుకు తెలియజేసినప్పుడు యేసు ఆమెకు తెలిసిన విషయంలో ఉన్న తప్పును సరిదిద్ది వాస్తవాన్ని వివరంగా ఆమెకు తెలియజెప్పాడు. అదేరీతిగా మనంకూడా ఇతరులు ఇటువంటి అపోలహలతో ఉన్నప్పుడు వాటిని మనం ప్రేమతోను సాత్వీకంతోను సరిచేయవలసి ఉన్నది. చివరిగా రాకడ ముగింపులో జరుగనైనయున్న భయంకరమైన తీర్పును గురించికూడా మనం బోధించవలసియున్నది. ఈ ఇహలోక విషయలలో మునిగిపోయినవారు జరుగనై యున్న రాబోవు భయంకర ఉగ్రతను గురించి మరిచిపోతుంటారు. అందువలనే ప్రభువు తన సంభాషణను నిత్యజీవంనుండి నిత్య మరణంవైపునకు మరల్చాడు. అదేరీతిగా మనంకూడా చేయవలసియున్నది. సువార్తను అందుకునేందు సరైనవిధంగా ఆమె మనస్సు సిద్ధమైనప్పుడు యేసు ఆమెకు సువార్తను బోధించాడు. "మెస్సీయా.. నేనే ఆయనను...." ఈ అద్భుతమైన మాటలతో చేప గాలంకు తగులుకున్నట్లు ఆ సమరయ స్త్రీ ఇప్పుడు సువార్త ముల్లుకు తగులుకున్నది. అదే మనుష్యులను పట్టు అద్భుత జాలరి జ్ఞానం. ఇటువంటి నైపుణ్యతను మనం మన జీవితకాలమంతా ప్రదర్శించవలసియున్నది. పరిశుద్ధ గ్రంధాన్న శ్రద్ధగా ధ్యానించు! ధ్యానించు!! ధ్యానించు!!! ఆతరువాత పరిశుద్ధాత్ముడు ఆ వాక్యంద్వారా నిన్ను అనేకులకొరకు అద్భుతంగా వాడుకొనగలడు.

యోహాను 3:1-21

ఈభాగంలో పరిసయ్యుడైన నికోదేమును గురించి మనం ధ్యానించబోవుచున్నాము. ఆస్తిని అమ్మి పేదలకిమ్మని యేసు చెప్పినప్పుడు ధనవంతుడైన యవ్వనస్తుడు మిగుల వ్యసనపడి వెళ్ళిపోయినాడు. అతడు చివరికి ఏమైపోయినాడో మనకు తెలియదు. కాని నికోదేము విషయంలో మనకు స్పష్టత ఉన్నది. ఆ యవ్వనస్తుడిలాగే నికోదేము మొదట వెడలిపోయి యేసును వెంబడింపకున్నా, తరువాత క్రమంగా ఆతనిలో సువార్త పనిచేసి, విశ్వాసిగామారి, చివరకు యేసుకు అంత్యక్రియలు చేయుటకు కూడా ముందుకు వచ్చాడు. దీనిద్వారా మనం నేర్చుకొనేది ఏమంటే, మన పరిచర్యలో వెంటనే ఫలితాలు కనిపించకపోయినా సమయం గడిచేకొలది మనకు కనిపించకుండా ప్రభువు కార్యాలు నెరవేరుస్తుంటాడు.

నికోదేము యూదా మతంలోని క్రియల ద్వారా నీతి మరియు వేషధారణ అను జీవితంలో పెరిగినవాడు. అందువలనే ప్రభువు మాటలను సరైన విధానంలో అతడు అర్ధం చేసుకోలేకపోయినాడు. అయినాగాని, ప్రభువు అతడి హృదయంలో వాక్య విత్తనాలను నాటినాడు. అవి పరిశుద్ధాత్మ ద్వారా తరువాత నికోదేము హృదయంలో మొలకెత్తి పెరిగి పెద్ద విశ్వాస వృక్షంగా మారినవి. "ఒకడు ఏలాగు తిరిగి నీటిద్వారా మరియు ఆత్మద్వారా జన్మించగలడు?" ఎదుగుదల లేని అతడి హృదయాన్ని గమనించిన ప్రభువు, అతని హృదయాన్ని తెరచుటకు క్రీస్తుబలికి సాదృశ్యమైన ఇత్తడి సర్పమును గురించి అతడికి వివరించాడు. విమోచకునిగురించి వివరించు అనేక పాతనిబంధన దృశ్యాలలో ఈ ఇత్తడి సర్పం ఒకటి. పాతనిబంధనలో ఆరితేరిన నికోదేముకు బాగుగా తెలిసిన ఈ ఇత్తడి సర్పం ఉదాహరణ ద్వారా అతనిలో యేసును గూర్చిన ఒక ఆలోచన కలిగినది. క్రొత్తనిబంధనలో పదేపదే మనం గమనించేది ఏమంటే, మన గొప్ప బోధకుడు పాతనిబంధనలోని ప్రవచనాలను గూర్చి మాట్లాడాడు లేదా నెరవేర్చాడు. మనం వాక్యంబోధించే వ్యక్తులకు నికోదేము మాదరిగా లేఖనాలు తెలియకపోయినా, క్రీస్తులో నెరవేర్చబడిన ప్రవచనాలను వారికి తెలిపి ప్రభువు ఏవిధంగా దేవునిచేత వాగ్దానంచేయబడిన మెస్సీయాగాను, రక్షకునిగా ఉన్నాడో చెప్పవచ్చు. లేఖనాలు తెలియని వారికి ఏలాబోధించాలో ప్రభువే మనకు ఈ ఉదాహరణద్వారా నేర్పుచున్నాడు. లోకమునకు వెలుగై యున్న దేవుని కుమారుని తిరస్కరించు వారితో చేరవద్దని ప్రభువు నికోదేముకు ఒక హెచ్చరిక ఇచ్చుచున్నాడు. ఈ సందర్భంలోనే సువార్తలలో అత్యంత ప్రాముఖ్యమైన వచనాన్ని ప్రభువు తెలియ జేశాడు. అదే యోహాను 3:16. యేసు నికోదేమును సువార్త విని విశ్వసించుటకు వచ్చినవానిగానే భావించాడు తప్ప తనను చిక్కు పర్చుటకును, లేదా పరీక్షించుటకు రాలేదని యేసుకు తెలియును. మన దగ్గరకు వచ్చువారి గురించి మనముకూడా ఇటువంటి జాగ్రత్త కలిగియుండాలి. అనగావినుటకు వచ్చారా లేదామనలను పరీక్షించి విమర్శించుటకు వచ్చారాఅనునది మనముగమనించాలి. అప్పుడు మనకు మనబోధను వినుటకు వచ్చివారు దానిని సరిగ్గా స్వీకరించారా లేదాఅనునది తెలియగలదు. నిజాయితీగా మనలను సందేహాలు అడిగేవారు ఎప్పటికైనా సువార్తనువిని మారుమనస్సు పొందగలరు కనుక నికోదేములాంటివారికి ఓపికతో మనము వారి సందేహాలను తీర్చవలసియున్నది.

ఈ దినాలలో అనేకులు తప్పుడు దేవతలను, వ్యక్తులను మరియు వస్తువులను పూజిస్తున్నారు సన్‌హెడ్రిన్ మహాసభకు చెందిన నికోదేము యుదా మత ప్రవిష్టుడు. అపో.కా 24:22 నుండి చూస్తే, ఫేలిక్సును పౌలు సంధిస్తున్నాడు. ఫేలిక్సునకు సత్యమైన మార్గమును అర్ధంచేసుకోగల జ్ఞానం ఉంది కాని అతడు రోమా అధికారమునకు, డబ్బుకు మరియు పదవికి ప్రాముఖ్యతను ఇస్తున్నాడు. అదేవిధంగా పౌలు అగ్రిప్ప రాజుతో కూడా మాట్లాడుతున్నాడు. అపో.కా 26:1నుండి. పౌలు భక్తుడు అగ్రిప్పరాజుకు యేసును గూర్చిన సత్యాన్ని మరియు పాపక్షమాపణను గూర్చి ఎంతో తీవ్రంగా విశదీకరించాడు. కాని అతని రాజపదవి, మరియు

యూదులకు తాను రాజుగా ఉన్నాడు గనుక వారి ప్రాపకంకోసం అతడు పొలుమాటలపై లక్ష్యం ఉంచలేదు. ఇది ఎలా ఉందంటే క్రీస్తా లేదా రాజపదవా? తేల్చుకో అన్నట్లుఉంది. అందరికిమాదిరిగానే ఇతడుకూడా తప్పుడు నిర్ణయంతీసుకొని పదవిని ఎంచుకొన్నాడు. అయినా సరే మనం నిరుత్సాహపడకూడదు మన ప్రయత్నాలు అనగా సరైనదానిని బోధించుట మనం మానకూడదు.

ఇటువంటి వ్యక్తులు మన పరిచర్యలో తారసపడినప్పుడు మనం జాగ్రత్తగా ఉండి వారికి బోధించుటకు సిద్ధంగా ఉన్నామా? మన పరిచర్యలో తోడుండుటకొరకే ఆయన తన ఆత్మను పంపిచాడు. యేసు ప్రజల హృదాయలను చదవగలిగినట్లుగా మనంకూడా ఇతరుల హృదయాలను చదవగలితే బాగుండును అనిమనం ఒక్కొసారి వాపోతుంటాము. యోహాను 6:61, 16:19 కానిఅవసరంలేదు. ఎందుకనగా ఆయన తన పరిశుద్ధాత్మను మన ఆత్మలతో కలసి పనిచేయుటకు పంపించియున్నాడు. యేసుమాదిరిగా మనకుకూడా ఇతరుల మనస్సు గ్రహించగల శక్తిఉంటే మనపని చాలా తేలిక ఉండవచ్చు. లూకా 6:8. కాని ఆయనకు మన బలహీనతలు తెలుసును కాబట్టి మనలను నడిపించుటకే పరలోకమునుండి తనఆత్మను పంపించియున్నాడు. ప్రభువును రహస్యంగా చెట్టుక్రింద కలుసుకున్నవారిలో నతానియేలు లేడు కాని వాక్యంలో గమనించినట్లుయిన అతడు విశ్వాసిగా ఉన్నాడు. కావున ఆయన ఆత్మ మన పరిచర్యలో మనకు తోడుగా ఉండి, మన హృదయాలను ఆయన పనికొరకు ఆయుత్తపరుస్తు మనలను ముందుకు నడిపించగలదు.

## గుర్తుంచుకోదగిన విషయాలు:-Memorable Statements

గొప్ప ఉపాధ్యాయులు చెప్పేకొన్ని సత్యాలు కొంతమంది విధ్యార్థులు వాటిని జీవితాంతం గుర్తుంచుకొంటారు. ఆ ఉపాధ్యాయులు భూమిలో కలసిపోయినా ఆ సత్యాలు మాత్రం విధ్యార్థుల హృదయాలలో భద్రంగా ఉంటాయి. అయితే మన ఉపాధ్యాయుడైన క్రీస్తు ఎల్లప్పుడు జీవించియే ఉన్నాడు. ఆయన చెప్పిన సత్యాలు ఆయన ఆత్మ మనకు ఎల్లప్పుడు గుర్తుచేస్తుంటాడు. పరిశుద్ధ గ్రంథంలోని ప్రముఖ క్లుప్త వాక్యభాగాలు ఎన్ని నీకు గుర్తున్నాయి? పరిశుద్ధ గ్రంథం చూడకుండా నీమనస్సులో వెదుకు. ఎన్ని విషయాలు నీకు జ్ఞాపకం ఉన్నాయి?

+ ధన్యత వాక్యలు - మత్తయి 5
+ అవసరమైనది ఒకటే (మార్త మరియ) - లూకా 10:42
+ కోత ... పనివారు - మత్తయి 9:37-38
+ పాముల వలె వివేకులు... పావురముల వలె నిష్కపటులు - మత్తయి 10:16
+ క్రీస్తు ఒక్కడే నీ గురువు - మత్తయి 23:19
+ శిలువలోని ఏడు మాటలు -శిలువవేదనను అనుభవిస్తూకూడా ఆయన బోధించాడు లూకా 23:34, లూకా 23:43, యోహాను 19:26-27, యోహాను 19:28, మత్తయి 27:46, యోహాను 19:30, లూకా 23:46
+ యోహాను సువార్తలోని "నేనే" అనువాక్యభాగాలు - 6:35, 8:12, 10:7, 10:11, 11:25, 14:6, 15:1 వీటిలో నీవెన్ని చెప్పగలవు?
+ సువార్తలలో లేనిది కాని అందరిచేత మెప్పు పొందిన వాక్యభాగం ఏమంటే, "పుచ్చుకొనుట కంటే ఇచ్చుట ధన్యం" -అపో.కా 20:35 ఈ వాక్యభాగాలు పరిశీలించినట్లయిన మన ప్రభువు అప్పుడు ఇప్పుడుకూడా ఎంతగొప్ప బోధకునిగా ఉన్నాడో తెలియు చున్నది. మనం బొధించునప్పుడు వాక్యభాగాలను మనకు నచ్చిన విధంగా కుదించుకోవడానికి మనకు అవకాశం ఉంది. దీని వలన ఎక్కువ వాక్యభాగాలను జ్ఞాపకముంచుకొనగలము. నీవు ఎంత ఎక్కువగా వాక్యభాగాలను కంఠస్తంచేస్తే అంత గొప్ప బోధకుడవనేది సత్యం. ఎక్కువ వాక్యభాగాలను కంఠస్తంచేసిన సేవకునికి సేవలో ఫలితం ఎక్కువగా ఉండగలదు. నీబోధలో బైబిల్ చూడకుండా నీవు చెప్పే వాక్యభాగాలే అనేకులను నీవైపునకు ఆకర్షించగలవు.

## వత్యాసం:-Contrast

విషయంలోఉన్న తేడాలను ప్రజలు తేలికగా గుర్తించగలుగునట్లు ప్రభువు బొధ ఎక్కువగా సాదృశ్యాలతో నిండి ఉంటుంది కారణం, విషయాన్ని రెండు ప్రక్కలా పోల్చి చూచినప్పడు, స్పష్టత అనేది వస్తుంది, దీని ద్వారా ఇంకా ఎక్కువగా అర్థంచేసుకొవటానికి అవకాశం ఉంటుంది. ప్రభువు యొక్క విషయాలు ఎప్పుడు అస్పష్టంగా బూదరగా ఉండవు. అవిఎప్పుడు కచ్చితమైన స్పష్టమైనవిగా ఉంటాయి. రాజకీయవాదులు చెప్పే విషయాలు అస్పష్ట తేలిపోయే మేఘాలవలె కాసేపు అక్కడ మరికాసేపు ఇక్కడ అన్నట్లుగా ఉంటాయి. అయితే ప్రభువుతో ఆవిధంగా కాదు. ప్రభువు చెప్పే విషయాలు నూటికి నూరు శాతం ప్రజలకు అర్థం అయ్యేరీతిలో ఆయన మాట్లాడతారు. పరలోకం గురించైనా - నరకం గురించైన, పేదలాజరు మరియు ధనవంతుడు ఉపమానమైనా, 99 గొఱ్ఱెలు, 1 గొఱ్ఱె విషయమైనాగాని, వేషధారియైనా పరిసయ్యునిగురించైనా గాని లేదా దీనుడైన సుంకరి గురించైనా గాని ఏవిషయం గురించి చెప్పిన ప్రజలకు సూటిగా స్పష్టంగా అర్థమయ్యేటట్లు ప్రభువు బోధిస్తాడు. అందరు ప్రభువు బోధతో హృదయలనునింపుకొని పోయేవారేగాని, అర్థంకాక బుర్రలు గోక్కూంటూ వెళ్ళేవారు ఎవరూ ఉండరు. బోధించేది ఉపమానమైనా లేదా నిజజీవితంలోని విషయమైనా విషయంలోని సత్యాసత్యాలను పూర్తిగా విశ్లేషించి ప్రభువు చెప్పేవాడు. ఒక పరిసయ్యుని ఇంట్లో ప్రభువు బోధించిన ఒక విషయాన్ని తీసుకొని దానిని ప్రభువు బోధించిన విధానాన్ని పరిశీలిద్దాం. లూకా 7:36-50లో ప్రభువు ఒకపరిసయ్యుని ఇంటికి ఆహ్వానింపబడ్డాడు. ఎవరిని ఎవరితో ప్రభువు పోల్చాడో ఈ క్రింది వివరణను చూడండి.

+ పరిసయ్యుడు - ఆ పట్టణములోని పాపాత్మురాలైన స్త్రీ

+పాదములు కడుగుకొనుటకు ఆ పరిసయ్యుడు యేసుకు నీళ్ళు ఇవ్వలేదు - జటామాంసి అత్తరుతో వచ్చిన ఆ స్త్రీ తన కన్నీటితో ఆయన పాదములను కడిగి, తన తన వెంట్రుకలతో వాటిని తుడిచింది.

+ ముద్దుతో పరిసయ్యుడు యేసును ఆహ్వానించలేదు - ఆమె యేసుపాదములను ముద్దుపెట్టుకుంది.

+ యేసుతలను పరిసయ్యుడు అభిషేకించలేదు - ఆమె ప్రభువు పాదములను అత్తరుతో అభిషేకించింది.

+ ఈ ఉపమానంలో - యాభై దీనారాలు లేదా ఐదువందల దీనారాలు

పరిశుద్ధమైన తెలుపుతో పోటిపడిన పాపము యొక్క నలుపు ఇక్కడ స్పష్టంగా బట్టబయలైనది. ఒకరు తప్పిపోయినా 99మంది సురక్షితం ఇది స్పష్టం. మన నిజ జీవితంలో ఎదురయ్యే విషయాలను ఇటువంటి పోలికలతో వివరించి బోధిస్తే ప్రజలు వాటిని చక్కగా గుర్తుంచుకొనగలరు. మన నిజజీవితంలో ఎదురయ్యే సత్యాలు ఏలా ఉపయోగించుకోవాలో చూద్దాం. వెలుగును ఇచ్చే సూర్యుడు స్వయంవెలుగులేని చంద్రుడు కాని సూర్యుని వెలుగును తాను గ్రహించి దానిని మాత్రమే చంద్రుడు ప్రతిబింబించగలడు దీని ద్వారా మనం ఎటువంటి పోలికను చెప్పగలం? ఆత్మీయ సత్యాలను బోధించునప్పుడు ఇటువంటి పోలికలను మనం ఎలా ఉపయోగించుకోవాలి?

మన ప్రభువు వాక్యంద్వారా ప్రజల మనస్సులో దృశ్యాలను చిత్రించగలిగేవాడు. మనంఅలా చేయగలమా? దోమలేకుండా వడియగట్టి ఒంటెను మ్రింగుట. ఎంతచక్కటి చిత్రం. ఆయన బోధలు, కాంక్రీటుమాదిరిగా స్థిరమైనవి. దోమ మరియు ఒంటె ఇలాంటిపోలికలతో సులువుగా అర్ధయ్యేవి. భూలోక సత్యాలను ఉదాహరణలుగా తీసుకొని వాటి ద్వారా ప్రజల మనస్సులను అత్మీయ సత్యాలవైపు మళ్ళించేవాడు. దీనిగురించి ఆయన తన మనస్సులో పెద్దగా ఆలోచించేవాడు కాదు మరియు కష్టపడేవాడు కాదు. కారణం ఆయన తన జీవితంలో ఒక ఉద్దేశ్యాన్ని కలిగి ఉన్నాడు. మరి మనం అటువంటి ఉద్దేశ్యాన్ని కలిగిఉన్నామా?

## కళాత్మమైన ఆయన ప్రశ్నలు అడిగే విధానం:-His Art of Questioning

ప్రశ్నలు అనేవి అనేక రకాల రూపాలలో అనేక ఉద్దేశ్యాలను కలిగి ఉంటాయి. ఒక వ్యక్తిని యుక్తిగా పడగొట్టుటకైనా, లేదా అతనిని తీవ్రంగా ఆలోచింపచేయాలన్నా, లేదా అతనిని అభ్యంతరపెట్టాలన్నా ప్రశ్నల ద్వారా మనం చేయగలం. మనకు తెలియని అనేక విషయములను రాబట్టుకోవడానికి కూడా మనం ప్రశ్నలను అడుగుతుంటాం. అయితే ప్రభువు ప్రశ్నలు అడిగేది ఇలాంటి వాటికొరకు కాదు. తన శత్రువులు తనను చిక్కుపరచడానికి వచ్చినప్పుడు తన తెలివైన ప్రశ్నలు ఉపయోగించి ప్రభువు వారికి బుద్ధి చెప్పేవాడు. మత్తయి 21:25. ఎంతో యుక్తిగా వారి ప్రశ్నలను దారిమళ్ళించేవాడు. ఒక ఉదాహరణగా, బాప్తీస్మమిచ్చు యోహాను పరలోకంనుండి వచ్చినవాడా లేదా మనుష్యులమధ్యనుండి వచ్చినవాడా అనే విషయాన్ని గురించి సమాధానంగా ప్రభువు తనే ఒక ప్రశ్నను వారికి వేసి ఆ ప్రశ్నకు వారు మొదట సమాధనం చెప్పగలిగితేనే తాను వారి ప్రశ్నకు జవాబు చెప్పేవిధంగా ప్రభువు సందర్భాన్ని మార్చేవాడు. తన మీదకు ప్రయోగించిన బాణాలవంటి ప్రశ్నలను తిరిగి వారిమీదకే మరల్చగలిగేవాడు. వారు ప్రభువు అడిగే ప్రశ్నలకు ఏమాత్రం సమాధానం చెప్పలేక తిరిగి వెళ్ళిపోయేవారు. మనంకూడా ప్రభువు వాడిన రీతిగా ప్రశ్నలను వాడుకునే ఉద్దేశ్యాను కలిగి ఉండుటకు పరిశుద్ధ గ్రంధంలో ప్రభువు ద్వారా వాడబడిన పలురకాలైన ప్రశ్నలను ఇక్కడ మనం వరుసగా ధ్యానించుదాం.

## 1. గసిక లేదా పార లాంటి ప్రశ్నలు:-Shovel or Spade

ఈ రకం ప్రశ్నలకు సమాధానం చెప్పుటకు ప్రజలు ఎంతో లోతుగా హృదయాన్ని త్రవ్వితేనే కాని సమాధానాలు దొరకవు. ఇలాంటి ప్రశ్నలకు సమాధానాలు కావాలంటే లేఖనాలను లోతుగా త్రవ్వవలసియున్నది. ఎందుకంటే ఇటువంటి లోతైన ప్రశ్నలకు జవాబులు దేవుని వాక్యం అనే స్థలంలో తప్ప ఇంకా వేరే ఎక్కడా కూడా మనకు కనబడవు.

+ మార్కు 10:3 "మోషే మీకేమి ఆజ్ఞాపించెను?" ఈ ప్రశ్నకు సమాధానం కావాలంటే వారు లేఖనాలను ముఖ్యంగా ఆదికాండాన్ని లోతుగా త్రవ్వవలసి యున్నది. అందుకొరకే ప్రభువు వారిని ఈ ప్రశ్నను అడిగినాడు.

+ యోహాను 20:29 "నీవు నన్ను చూడగలిగావు కనుకనే నన్ను నమ్మగలిగావా?" ఈ ప్రశ్నకు సమాధానం చూస్తే లేఖనాలు క్రీస్తులో ఏవిధంగా నెరవేరుచున్నవో లోతుగా త్రవ్వి అలోచిస్తేనేగాని దొరకదు.

+ యోహాను 10:34 "ఇది ధర్మశాస్త్రములో వ్రాసియుండబడలేదా?" దేవునికుమారుడు ఎవరో లేఖనాలులోతుగా త్రవ్విచూడండి వచనం 36

+ యోహాను 5:44,47 "మీరతని లేఖనములను నమ్మనియెడల నామాటలు ఏలాగు నమ్ముదురు?" లేఖనాలును లోతుగా త్రవ్వి పరిశీలించమని వారికి ప్రభువు ఈప్రశ్నను వేస్తున్నాడు.

+ మత్తయి 12:3-5 తన మీద ఆరోపింపబడిన ఆరోపణలకు సమాధానంగా ప్రభువు వారిని ఈ విధంగా ప్రశ్నిస్తున్నాడు. "దావీదు చేసిని దాని గూర్చి మీరుచదువలేదా?" సముఖపురొట్టెలు తినుసందర్భలో ప్రభువు వారికి ఈప్రశ్నను వేశాడు.

+ మత్తయి 12:11 (సబ్బాతు దినాన స్వస్థపరచడం ధర్మశాస్త్రబద్ధమైనదని వారి ప్రశ్నకు తన ప్రశ్నతోనే సమాధానమిచ్చాడు ప్రభువు) మీలో ఏమనుష్యునికైనా ఒక గొఱ్ఱెయుండి అది విశ్రాంతిదినమున గుంటలో పడినయెడల దానిని పట్టుకొని పైకి తీయడా?"

+ మత్తయి 21:42 ఉపమానం చివరిభాగంలో ".....అనుమాట మీరు లేఖనములలో ఎన్నడునూ చదువలేదా?"

+ మత్తయి 19:4 "ఆయన వారిని ఆదినుండి పురుషునిగాను స్త్రీగాను సృజించెనని..... మీరు చదువలేదా?"

+ మత్తయి 22:31 "మృతుల పునరుత్థానమును గూర్చి దేవుడు మీతో చెప్పనమాట మీరు చదువలేదా?"

+ మత్తయి 26:53-54 "ఆయన పండ్రెండు సేనా వ్యూహములకంటే ఎక్కువమంది దూతలను ఇప్పుడే నాకు పంపడనియు నీవనుకొనుచున్నావా? ఇది తనశిష్యులకు ఆయన వేసిన ప్రశ్న. ఒక్కొక్కసారి మనంకూడా దేవుని వాక్యాన్ని త్వవ్వవలసియున్నది

.

## 2. పాపమును తెలుపుటకును మరియు ఖండించుటకును వాడబడిన పదునైనముల్లుకర్ర వంటి ప్రశ్నలు:- A Sharp Stick to Accuse and Expose Sin

ఆయా సందర్భాలలో ఉన్న కఠినులైన వారికొరకు ఉద్దేశించబడి తీవ్రమైన పదజాలంతో వాడబడినవి ఈ ప్రశ్నలు

+ మత్తయి 26:55 దొమ్మిగా తనమీదకు వచ్చినవారిమీదకు సంధించబడినది ఈ ప్రశ్న. మరియు దీని తరువాత ప్రశ్నలు తన శిష్యులకు వేయబడినది

+ లూకా 13:15-16 "వేషధారులారా, మీలో ప్రతివాడును........ ఈ కట్లనుండి విడిపింపదగదా?"

+ లూకా 12:56-57"వేషధారులారా, మీరు భూమ్యాకాశముల వైఖరినెరుగుదురు; ఈకాలమును గుర్తింప నెరుగరేల?"

+ మత్తయి 12:25-26 ".... మీకుమారులు ఎవరివలన వాటిని వెళ్ళగొట్టుచున్నారు?

+ మత్తయి 17:17 శిష్యులు స్వస్థపరచలేకపోవుటను బట్టి చెప్పని ప్రశ్న "విశ్వాసములేని మూర్ఖతరమువారలారా, ఎంతవరకు మిమ్మును సహింతును?

+ మత్తయి 18:33 ".... నీవును నీ తోడిదానుని కరుణింపవలసియుండెను గదా?"

+ లూకా 17:17 "పదిమంది శుద్ధులైరి కారా; ఆ తొమ్మండుగురు ఎక్కడా?"

+ మార్కు 14:6 వారిని ఖండిస్తూ అదే సమయంలో అత్తరు తెచ్చిన మరియను ఓదారుస్తు ఈవిధంగా ప్రశ్నిస్తున్నాడు. "ఈమె జోలికిపోకుడి; ఈమెను ఎందుకు తొందరపెట్టుచున్నారు?"

+ మార్కు 8:12 "ఈ తరమువారు ఎందుకు సూచకక్రియను అడుగుచున్నారు?"

+ యోహాను 6:61 కఠినమైనా వారి మాటలకు ప్రతిస్పందనగా ఈ ప్రశ్నను వేయుచున్నాడు. "దీనివలన మీరు అభ్యంతరపడుచున్నారా?"

+ యోహాను 8:46 ఈ ప్రశ్నతో తనను తాను యేసు బహిర్గత పరచుకొనుచున్నాడు. "నాయందు పాపమున్నదని మీలో ఎవడు స్థాపిపంచును?"

+ లూకా 22:27 తమకు తామే గొప్పవారమని చెప్పుకొనువారి పాపమును తెలియజేస్తు ఈ ప్రశ్న వేస్తున్నాడు. "గొప్పవాడెవడు?"

## 3. మునుకోల కర్ర వంటి ప్రశ్నలు:- Prod

చురుకుమని మంట పుట్టించు ప్రశ్నలు. ఇవి అంత తీవ్రమైనవి కాకపోయినా వీటిద్వారా కూడా అనేకరకాల ఉపయోగాలున్నాయి.

+ లూకా 13:2-4 "వారు గలిలయులందరికంటె పాపులని మీరు తలంచుచున్నారా? ..... మీరు మారుమనస్సు పొందనియెడల....."

+ లూకా 22:27 "గొప్పవాడెవడు? భోజనపంక్తిని కూర్చుండువాడా పరిచర్య చేయువాడా? పంక్తిని కూర్చుండువాడే గదా? అయినను నేను మీమధ్య పరిచర్యచేయు వానివలె ఉన్నాను."

+ యోహాను 3:10,12 "నీవును ఇశ్రాయేలుకు బోధకుడవైయుండి వీటిని ఎరుగవా?" విధేయుడైన నికోదేముకు వేయబడిన ప్రశ్నఇది. ఈ ప్రశ్నమీద నికొదేము ఆత్మీయ జీవితము కట్టబడినది.

+ మత్తయి 19:17 "మంచి కార్యమునుగూర్చి నన్నెందుకు అడుగుచున్నావు? మంచివాడొక్కడే....." అలోచన రేకెత్తించు ప్రశ్న ఇది.

+ మత్తయి 16:26 "ఒక మనుష్యుడు లోకమంతయు సంపాదించుకొని తన ప్రాణమును పోగొట్టుకొంటే అతనికేమి ప్రయోజనము?" తన శిష్యులను గద్దిస్తూ మూడవ వ్యక్తిగురించి ఈ ప్రశ్న చెప్పి దానిగురించిన ఆలోచనను వారిలో కలిగిస్తున్నాడు.

+ మార్కు 10:36 "అయినను మీకేమి చేయగోరుచున్నారు?" వారిలోని స్వార్థాన్ని ఖండిస్తు, విధేయతా లేమిని వివరిస్తు చెప్పిన ప్రశ్న ఇది.

+ మార్కు 5:39 "మీరేల గొల్లుచేసి యేడ్చుచున్నారు?" తాను చేయబోవు అద్భుతకార్యమును గూర్చి అక్కడి ప్రజలలో ఆసక్తిని కలుగజేయుటకును, దానిని గూర్చి మరల వారు తమ మనసులలో ఆలోచన కలుగజేయువిధముగా ఈ ప్రశ్నను ఆయన వేయుచున్నాడు.

## 4. సవాలు:- Challenge

విశ్వాసము ఉన్నవారిగురించి చెప్పుచు వారి విశ్వాసమును అభ్యాసముచేయించుగకును అనగా సవాలుగా తీసుకొని విశ్వాసములో వాడబడుట ద్వారా దానిని పెంపొందించుకొనుటకును ఈ ప్రశ్నలు వేయుచున్నాడు.

+ యోహాను 6:5 తనను వెంబడించు బహుజనులకు భోజనము ఎక్కడనుండి తెప్పింతుమని ప్రశ్నించుచు ప్రభువు ఫిలిప్పును పరీక్షించుచున్నాడు.
+ మత్తయి 9:28 "ఇది నేను చేయగలనని మీరు నమ్ముచున్నారా?" ఈ ప్రశ్నద్వారా వారు ఉన్న పళంగా పరీక్షించబడినారు.
+ మత్తయి 20:32 "నేను మీకేమి చేయగోరుచున్నారు?" యెరికోలోని గ్రుడ్డివారు దేవునిమీద ఆధారపడుటకు ప్రశ్నించబడినారు.
+ మత్తయి 14:31 "ఎందుకు సందేహపడితివి?" సమాధానాన్ని ఆశించి ప్రభువు ఈ ప్రశ్నను ప్రభువు పేతురును అడుగ లేదుగాని, అతనిని విశ్వాసములో బలపరచుటకు ప్రభువు ఈ గద్దింపు ప్రశ్నను వేసినాడు.
+ మత్తయి 15:16 "మీరును ఇంతవరకు అవివేకులైయున్నారా?" బాగుగా వినాలి, విశ్వాసాన్ని పెంచుకోవాలి.
+ మత్తయి 15:34 "మీయొద్ద ఎన్ని రొట్టెలున్నవి?" తాను ఒక అద్భుతాన్ని చేయబోతు దానికి తగినట్లుగా వారిని సిద్ధపరచుటకొరకు వేయబడిన వాస్తవ ప్రశ్నఇది.
+ మార్కు 9:33 "మార్గమున మీరు ఒకరితో ఒకరు దేనినిగురించి వాదించుచుంటిరి?" పాపమును ఒప్పుకొనుటకు ఇది ఒక అవకాశము. ఈ ఒప్పుకోలే ఆత్మీయజీవితముయొక్క అభివృద్ధి ఆధారపడియున్నది.
+ లూకా 7:24-25 "మీరేమి చూచుటకు అరణ్యములోనికి వెళ్ళితిరి?" వారి ఆసక్తిని ఆకట్టుకొనుటకు ఈ ప్రశ్నలను వేయుచు, అనవసరమైన ఊహలుకూడదని చెప్పుచున్నాడు.
+ మార్కు 5:30 "నా వస్త్రములను ముట్టినది ఎవరు?" పాపపు ఒప్పుదలను రాబట్టుకొనుటకు వేయబడిన ప్రశ్న ఇది.
+ యోహాను 21:5 " పిల్లలారా, భోజనమునకు మీయొద్ద ఏమైనా యున్నదా?" తన పునరుత్థానమును తన పరిపాలన అధికారమును ప్రదర్శించుటకు ఈ ప్రశ్నను వేయుచున్నాడు.
+ యోహాను 11:26 "ఈ మాట నమ్ముచున్నావా?" విశ్వాసమును ఒప్పుకొనుటకు మార్తకు ఇది ఒక అవకాశము.

## 5. సుత్తివంటి ప్రశ్నలు:- Hammer

విశ్వాసమును బలపరచు సవాలు వంటి ప్రశ్నలను మించిన పద్ధతి ఈ సుత్తివంటి ప్రశ్నావిధానము. ఇంకా కఠినమైన ఈ ప్రశ్నా విధానములో బెత్తముతో కొట్టినట్లుగా ఉండును. సుత్తితో కొట్టినప్పుడు అద్దం ఏరీతిగా ముక్కలగునో అదేరీతిగా ఈప్రశ్నావిధానము ద్వారా పాప స్వభావముతో కఠినపరచబడిన మానవ హృదయము బద్దలగుటకు ఈ ప్రశ్నలు వేయబడును.

+ మత్తయి 11:23 "కపెర్నహూమా, ఆకాశము మట్టునకు హెచ్చింపబడెదవా? నీవు పాతాళమువరకు దిగి పోయెదవు.....
+ మత్తయి 23:33 "......నరకశిక్షను మీరేలాగు తప్పించుకొందురు?" ఇక్కడ యేసు వారిమీద తిరుగుబాటును ప్రదర్శిస్తున్నాడు.

## 6. పరివర్తనతెచ్చు ప్రశ్నలు:- Transitional

ఈ ప్రశ్నావిధానములో భౌతికమైన విషయాలుగురించి చెప్పి దానినుండి ఆత్మీయంగా మళ్ళించుటకు ఎంతో జ్ఞానముతో కూడిన ప్రశ్నలు ఉండును.

+ లూకా 17:7-9 ఈ భాగములో ప్రభువు మూడు ప్రశ్నలు వేస్తున్నాడు. వాస్తవాన్ని సరైనరీతిగా అర్థంచేసుకొనుటకు ఈ ప్రశ్నలు వేయబడినవి.
+ మత్తయి 16:13,15 "మనుష్యకుమారుడెవడని జనులు చెప్పుకొనుచున్నారు?" మీరైతే నేనెవరని చెప్పుకొనుచున్నారు?" యేసు సాధారణ పరిస్థితినుండి వారి ఆసక్తిని తనవైపు మళ్ళించుకొనుచున్నాడు.
+ మత్తయి 7:9-10 ఈ భాగములో యేసు వారి అసక్తిని సాధారణ దైనందినస్థితినుండి ఆత్మీయజీవితంవైపు మళ్ళించు చున్నాడు. సాధరణంగా మనం నిత్యజీవితంలో చూచె రొట్టె, రాళ్ళు, చేపలు, సర్పములు, తండ్రి, కుమారుడు మొదలగువాటిని ఉపయోగించి వారి ధ్యానమును ఆత్మీయంగా మళ్ళించి, "ఇంతకంటే ఎక్కువగా మీపరమ తండ్రి మీకివ్వడా? అని ప్రశ్నల రూపంలో అడుగుచున్నాడు.
+ మత్తయి 12:48 "నాతల్లి ఎవరు? నా సహోదరులెవరు?" ఈ ప్రశ్నద్వారా ఒక ఆత్మీయ సత్యాన్ని బయలు పరచుచున్నాడు. భౌతికమైనవాటికంట ఆత్మీయజీవితమునకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వవలెనని ప్రభువు ఈ ప్రశ్నల ద్వారా చెప్పుచున్నాడు.
+ మత్తయి 16:8-11 ఈ భాగములోని ప్రశ్నలు పైన చెప్పబడిన పాఠాన్నే తెలియజేయుచున్నది. అనగా భౌతికమైన

వాటికంటే ఆత్మీయజీవితమునకే ఎక్కువ ప్రాముఖ్యత ఇచ్చు.ట

+ మత్తయి 17:25 "సీమోనా, నీకేమి తోచుచున్నది?" ఉన్నతమైన భావమున్న ప్రశ్నఇది. తెలిసిన విషయలను చెప్పి వాటి మీద ప్రశ్నలు నిర్మించి తెలియని సత్యాలను తెలియజెప్పుటకు ప్రభువు ఈరకమైన ప్రశ్నలు వేయుచున్నాడు.
+ మత్తయి 9:4 "ఏది చెప్పుట సులభం?" సాధారణమైన మాటలనుండి క్రియలవైపునకు మరియు ఆ క్రియలద్వారా శక్తివంతమైన దేవుని వాక్యంవైపునకు మరలించుటకు వేయబడినదే ఈ ప్రశ్న.

## 7. చేపముల్లులాంటి ప్రశ్నలు:- Fish hook

ఈ ప్రశ్నావిధానములో నేరుగా కాకపోయినా పరోక్షంగానైనా విశ్వాసంవైపు ప్రజలను మరల్చడానికి ప్రభువు అనేక ప్రశ్నలను అడుగుచు వాటి ద్వారా ప్రజలు తరువాతైనా మార్పు చెందుతారని ఆయన చూస్తున్నాడు. కొక్కెంలాంటి ప్రశ్నలను ఆయన వేస్తూఉన్నాడు. యేసు, "నీ అంతట నీవే ఈ మాట అనుచున్నావా? లేక ఇతరులు నీతో నన్ను గూర్చి చెప్పిరా?" అని అడిగెను. యోహాను 18:34 ఇందులో యేసు తన ప్రశ్నద్వారా గవర్నరును అందుకుంటున్నాడని చెప్పగలము. పిలాతు తరువాగ మార్పు చెందాడని మనకు ఎటువంటి ఆధారం లేకపోయినా యేసుయొక్క ప్రశ్నల ఉద్దేశ్యం దీని ద్వారా స్పష్టమవుతున్నది.

8. అలాగే ప్రభువుయొక్క ప్రశ్నించే కళను మనం అధ్యయనం చేసినట్లయితే, సముద్రం దగ్గర పునరుత్థానుడైన ప్రభువు శిష్యుల కొరకు అల్పాహారం సిద్ధపరచే సన్నివేశంలో అడిగిన ప్రశ్న అన్నిటికంటే ఎక్కువ ప్రాముఖ్యత గలది. చంచలమైన మనస్సుతో ఉన్న పేతురులో పరివర్తన కలుగజేసి నిజమైన విధేయతవైపు పేతురును మరల్చుటకు ఇక్కడ ప్రభువు ప్రశ్నలను వేస్తున్నాడు. ఈ ప్రశ్న ద్వారా పేతురు తన మనస్సులో సవాలుచేయబడి, సరైన సమాధానం చెప్పుటకొరకు పురికొల్పబడ్డాడు.

యోహాను 21:15 "వీరికంటే నీవు నన్ను ఎక్కువగా ప్రేమించుచున్నావా?" 16వ వచనములో "నీవు నన్ను ప్రేమించుచున్నావా?" అని మరల ప్రభువు పేతురును అడిగినాడు. 17వ వచనములో కూడా ప్రేమించుచున్నావా? అని యేసును ప్రశ్నించుటద్వారా పరిస్థితి యొక్క తీవ్రతను తెలియపరచుచున్నాడు. మూర్ఖమైపగర్వంతో ఉన్న పేతురుకు ఇది ఒకగుణపాఠం. యేసును తిరస్కరించిన మునుపటి స్వభావమును విడిచి వినయంగాను మరియు సమాధానంచెప్పేటప్పుడు మరింత జాగ్రత్తగా ఉండాలని ప్రభువు దీని ద్వారా తెలియ పరచుచున్నాడు. సందర్భమును మార్చుటకు పేతురు తన వెనుకవచ్చు యోహానును చూపి ఇతని సంగతి ఏమగను అని ప్రభువును అడుగగా అతనిసంగతి నీకెందుకు నీవు నన్ను వెంబడించుము అని ప్రభువు పేతురుతో చెప్పుటద్వారా ప్రభువు పేతురునుసరైన దారిలో పెడుతున్నాడు.

## భాషారూపాలు: Figures of Speech

ఒక భాషను సానబెట్టుటకు భాషారూపాలు వాడుతారు. భాషారూపాలను ఉపయోగించుటలో యేసు నిష్ణాతుడు. యేసుయొక్క ఈశైలి అభ్యాసాన్ని కూడా ఇస్తుంది. యేసు ఉపయోగిచిన ఈ క్రింది పలు భాషారూపాలను మనం గమనించినట్లయిన అనేక విషయాలను మనం నేర్చుకొవచ్చు.

+ ఉపమానము - ఇది ఒక విషయం మరొకటిలా ఉన్నది అని చెబుతుంది. మత్తయి 23:37 "కోడి తన పిల్లలను రెక్కలక్రిందికి ఏలాగు చేర్చుకొనునో ఆలాగే నేనును నీ పిల్లలను ఎన్నోమారులు చేర్చుకొనవలెనని యుంటినిగాని మీరు ఒల్లకపోతిరి."

+ రూపాలంకారము - ఒకటి ఇంకొటిలా ఉన్నది అని చెప్పడంద్వారా ఒక పోలిక చేస్తుంది. లూకా 13:32 "ఆ నక్కతో ఈలాగు చెప్పుడి.

+ సమపోలిక - ఇందులో ఒక భాగం మొత్తంలాగాని లేదా మొత్తం ఒకభాగంలా కాని ఉంచుతుంది. ఉదా: అనుదినాహారంకోసం మనం ప్రార్థిస్తాం, కాని దాని అర్థమేమమంటే ఆదినం అవసరమైన వాటినన్నిటిని దయచేయమని దీని యొక్క భావం.

+ మానవీకరణ - ఇందులో ఒక విషయం మానవునితో లేదా మానవ స్వభావంతో పోల్చి చూపుతుంది. ఉదా: యోహాను 3:8 "గాలి తన కిష్టమైన చోటను విసరును."

+ సభ్యోక్తి - ఇందులో ఒక కఠినమైన పదం స్థానంలో తక్కువస్థాయి పదాన్ని ఉపయోగిస్తారు. ఉదా: మరణం - నిద్ర మార్కు5:39.

+ అతిశయోక్తి - ఇందులో ఒకతక్కువ స్థాయి విషయాన్ని ఏక్కువచేసి చూపడం ఉంటుంది. ఈ అతిశయోక్తులను ప్రభువు ఎలా ఉపయోగించాడో మనం జాగ్రత్తగా గమనించి వాడాల్సిఉంది. లేనియెడల సులభంగా విషయాన్ని తప్పుగా అర్థంచేసుకొనే అవకాశం ఉంది. మత్తయి 23:24 "అంధులైన మార్గదర్శకులారా, దోమలేకుండునట్లు వడియగట్టి ఒంటెను మింగువారు మీరే."

తన బోధను ఇతరుల మనస్సులో చిత్రాలుగా స్థిరముగా ఉంచుటకొరకు యేసు ఇంకా అనేక భాషారూపాలు ఉపయోగించాడు. వీటిలో కొన్ని విస్తరించబడిన ఉపమానాలుగా ఉన్నాయి. "ఎవరుకూడా ఆయనవలే బోధించలేదు." దేవునిరాజ్యాని గురించి ఎంతో శక్తివంతమైన ఉపమానాలను ఆయన ఉపయోగించాడు. ఈ దేవుని రాజ్యం భూలోకసంబంధమైనది కాదుగాని మానవ హృదయాలలోని దేవునిచేత పాలింపబడి రాజ్యం. దేవుని వాక్యంలోని సత్యాలను శ్రోతలకు వినిపించుటకు మనం చేయాల్సినంత పరిచర్య చేస్తున్నామా? మన దేవునికున్నంత జ్ఞానం మనకు లేకపోయినా ఆయన వాక్యంద్వారా దేవుని ఆత్మమనలోఉన్నది. యేసుచెప్పిన ఈ సాధారణ సత్యాలను ఉపయోగించిన రీతిలో మనం కూడా ఉపయోగించుచున్నామా? మనము పండితులము కాకపోయినా మనము ఆయననుండి తెలుసు కోవచ్చు.

ఉపమానాలు మన అనుదిన జీవితంలోనివే. జీవితంలోని స్థితిగతులను గమనిస్తు ఉండగా అవి యేసుయొక్క ఆత్మీయ బోధలను గుర్తుకు తెచ్చుచున్నది. తన ఆత్మీయ సత్యాలను బోధించుటకు ప్రభువు, ఉపమానాలు అనే కొక్కీల సహాయం తీసుకొనేవాడు. విశ్వాసంలేనటువంటి వారికి మనం ప్రభువు సత్యాలను వివరించవలసి యున్నది. కాని గీటురాయిలాంటి విశ్వాసం ఉన్నవారికొరకు లిల్లీలు మరియు ఆకాశ పక్షులు మొదలగు ఉదాహరణలు ఉండనే ఉన్నాయి. ప్రభువు బోధించిన ఉపమానాలలో నీకు ఎన్ని గుర్తు ఉన్నాయి?

మన ప్రభువు అనేక రకాలైన ఉపమానాలను బోధించాడు. మీకొరకు ఉపమానాల జాబితా రెఫెరెన్సులతో సహా ఈ క్రింద ఇవ్వబడినవి. ఇవన్ని ఆయన ఇతరులకు బోధించినవని మనం భావించాలి. మన పరిస్థితి ఏమిటి? ఆయన మాదిరిగా ఇతరులను దేవుని ఆత్మీయ సత్యాలవైపు మరల్చుటకు మనం ఈ ఉపమానాలవంటి భూలోక కథలను చెప్పుచున్నామా? మనం మాట్లాడేవిషయాలలో ఉపమానాల వంటి ఈలోకంలో జరిగే సన్నివేశాలు ఉన్నప్పుడు ఆసన్నివేశాలకు తగ్గట్లుగా మనం చెప్పే ఆత్మీయ సత్యాలను వారు వెంటనే గ్రహించి గుర్తుపెట్టుకొనటకు అవకాశంఉంది. గొప్ప బోధకుడైన యేసును మనం మాదిరికరంగా అనుసరిద్దాం.

<u>ఆంగ్ల అక్షర క్రమంలో ఉపమానాల జాబితాను ఈ క్రింద ఏర్పాటు చేయడమైనది.</u>

| ఉపమానము | మత్తయి | మార్కు | లూకా | యోహాను |
|---|---|---|---|---|
| Alert servants మెలకువ కలిగిన దాసులు | | 13:33-37 | | |
| Barren fig tree ఫలించని అంజూరపు చెట్టు | | | 13:6-9 | |
| Bread of life జీవపు రొట్టె | | | | 6:31-38 |
| Budding fig tree చిగురించిన అంజూరపు చెట్టు | 24:32-35 | 13:28-32 | 21:29-33 | |
| Children in market సంతవీధులలోని పిల్లలు | 11:16-19 | | 7:31-35 | |
| Christian light కుంచము క్రింద దీపము | 5:14-16 | 4:21-23 | 8:16-18 | |
| Dinner guests విందు - అతిథులు | | | 14:15-24 | |
| Divided kingdom విభజింపబడిన రాజ్యము | 12:24-30 | 3:22-27 | 11:14-23 | |
| Feast invitations విందు - ఆహ్వానము | | | 14:12-14 | |
| Friend at midnight అర్ధరాత్రి స్నేహితుడు | | | 11:5-13 | |
| Good Samaritan మంచి సమరయుడు | | | 10:25-37 | |
| Good shepherd మంచి కాపరి | | | | 10:1-18 |
| Great physician గొప్ప వైద్యుడు | 9:10-13 | 2:15-17 | 5:29-32 | |
| Grooms attendants పెండ్లికుమారుని ఇంటివారు | 9:14-15 | 2:18-20 | 5:33-35 | |
| Growing seed మొలిచిన విత్తనము | | 4:26-29 | | |
| Hidden treasure దాచబడిన నిధి | 13:44 | | | |
| Householder గృహనిర్వాహకుడు | 13:52 | | | |
| Humbled guest తగ్గించుకొనిన అతిథి | | | 14:7-11 | |
| King's war plans రాజుయొక్క యుద్ధ ప్రణాళికలు | | | 14:31-33 | |
| Laborers in vineyard ద్రాక్షతోటలోని పనివారు | 20:1-16 | | | |

| | | | | |
|---|---|---|---|---|
| Landowner ద్రాక్షతోట యజమానుడు | 21:33-46 | 12:1-12 | 20:9-18 | |
| Leaven పులిపిండి | 13:33 | | 13:20-21 | |
| Lost coin తప్పిపోయిన నాణెము | | | 15:8-10 | |
| Lost sheep తప్పిపోయిన గొర్రె | | | 15:4-7 | |
| Marriage feast పెండ్డి విందు | 22:1-14 | | | |
| Mustard seed ఆవగింజ | 13:31-32 | 4:30-32 | 13:18-19 | |
| Net of fish చేపలతో ఉన్న వల | 13:47-50 | | | |
| New cloth క్రొత్త బట్ట | 9:16 | 2:21 | 5:36 | |
| New wine క్రొత్త ద్రాక్షారసము | 9:17 | 2:22 | 5:37-39 | |
| Pearl of great price విలువగలిగిన ముత్యము | 13:45-46 | | | |
| Pharisee and tax collector పరిసయ్యుడు సుంకరి | | | 18:9-14 | |
| Prodigal son తప్పిపోయిన కుమారుడు | | | 15:11-32 | |
| Rich man & Lazarus ధనవంతుడు మరియు లాజరు | | | 16:19-31 | |
| Rich fool మూర్ఖుడైన ధనవంతుడు | | | 12:16-21 | |
| Salt without taste సారములేని ఉప్పు | 5:13 | 9:50 | 14:34-35 | |
| Servant's duty దాసుని పని | | | 17:7-10 | |
| Sheep and goats మేకలు గొర్రెలు | 25:31-46 | | | |
| Sign of Jonah యోనాకాలపు సూచన | 12:38-42 | | 11:29-32 | |
| Tares in field (part 1) పొలములోని గురుగులు ( 1 ) | 13:24-30 | | | |
| Tares in field (part 2) పొలములోని గురుగులు ( 2 ) | 13:36-43 | | | |
| Ten Minas పది మీనాలు | | | 19:11-27 | |
| Ten talents పది తలాంతులు | 25:14-30 | | | |
| Ten virgins పదిమంది కన్యకలు | 25:1-13 | | | |
| The Sower (part 1) విత్తువాడు (1వ భాగము) | 13:3-9 | 4:3-20 | 8:4-15 | |
| The Sower (part 2) విత్తువాడు (2వ భాగము) | 13:18-23 | | | |
| Two debtors ఇద్దరు ఋణగ్రస్తులు | | | 7:41-43 | |
| Two sons ఇద్దరు కుమారులు | 21:28-32 | | | |
| Unclean spirit అపవిత్ర ఆత్మ | 12:43-45 | | 11:24-26 | |
| Unjust judge అన్యాయస్థుడైన న్యాయాధిపతి | | | 18:1-8 | |
| Unjust steward అన్యాయస్థుడైన గృహనిర్వాహకుడు | | | 16:1-13 | |
| Unmerciful servant కనికరములేని దాసుడు | 18:21-35 | | | |
| Unprepared builder సిద్ధపాటులేని గృహనిర్మాణకుడు | | | 14:28-30 | |
| Vine and branches ద్రాక్ష మరియు తీగలు | | | | 15:1-17 |
| Watching servants మెలకువగా ఉండు దాసులు | | | 12:35-40 | |
| Wise builder జ్ఞానముకలిగిన గృహనిర్మాణకుడు | 7:24-27 | | 6:47-49 | |
| Wise servant జ్ఞానముకలిగిన దాసుడు | 24:45-51 | | | |
| Wise steward జ్ఞానముకలిగిన గృహనిర్వాహకుడు | | | 12:42-48 | |

## ఆయనయొక్క బోధలు His Sermons

ప్రభువుయొక్క మూడు సుదీర్ఘమైన బోధలు లేదా పరిశోధనలు మన కొరకు పరిశుద్ధగ్రంథములో నమోదు చేయబడినాయి. 1) కొండ మీద ప్రసంగము - మత్తయి 5-7 ఆధ్యాయాలు. 2) ఒలివల కొండమీద ప్రసంగం - మత్తయి 24-25 అధ్యాయాలు, 3) పరిశుద్ధవారం

లోని మాండే గురువారం నాటి బోధ - యోహాను 14-16 (యోహాను సువార్తలో ఆయన యొక్క ప్రధాన యాజకత్వపు ప్రార్థన 17వ ఆధ్యాయంలో). ఈ బోధలను అధ్యయనం చేయడమనేది, ఒక పెద్ద సరస్సులోనుండి చిన్న బకెట్టుముంచి నీరు తోడడంలా ఉంటుంది. నేర్చుకోవలసింది ఇంకా ఎంతో ఉంది. ఇందులోఉన్న లోతు ఆయన యొక్క అద్భుత బోధనా పటిమకు చిహ్నం.

**<u>కొండమీద ప్రసంగం</u>**లోని ధన్యతవాక్యాలు అన్నికూడా "ధన్యత" (సంతోషం)అను పదం కలిగిఉంటాయి. మనం దేవుని వాక్యంద్వారా ఇతరులకు ధన్యతను ఇవ్వాలని ఇది మనకు తెలియజేస్తున్నది. తన స్వంతం ద్వారా లేదా ధనంద్వారా ఈలోకంఇచ్చు ధన్యత లేదా సంతోషంకాదది.

ఈ ప్రసంగంలో ప్రభువు భాషా రూపాలలోని అతిశయోక్తి ప్రకటనలు ఉపయోగించాడు. "మీరు ప్రార్థన చేయునప్పుడు వేషధారులవలె ఉండవద్దు. మనుష్యులకు కనబడవలెనని ప్రార్థన చేయుట వారికిష్టము. నీవు ప్రార్థన చేయునప్పుడు, నీగది లోనికి వెళ్ళి తలుపువేసి రహస్యమందున్న నీ తండ్రికి ప్రార్థనచేయుము." మత్తయి 6:5-6. అంటే మనం బహిరంగంగా ప్రార్థించకూడదనికాదు ప్రభువు ఉద్దేశ్యం. వేషధారణను త్రీవంగా ఖండిస్తు ప్రభువు ఈ మాటలు చెప్పుచున్నాడు. ఇది ఒక సుత్తితో గాజును బద్దలు చేయడంలాంటిది. ఏదికూడా చెక్కు చెదరకుండా ఉండదు. మన సహోదరుడి కంటినుండి నలుసును తీయడానికి నీవు సహాయంచేయబోయేముందు మన కంటిలోని దూలాన్ని మనం తీయవసనియున్నది.

ప్రభువు ప్రార్థన క్లుప్తంగాను మరియు సూటిగాను ఉంటుంది. ప్రభువు ప్రార్థనలోని ఏడుమనవుల ద్వారా మనం నేర్చుకొనేదేమంటే మన ప్రార్థనలలో భౌతిక అవసరాలు మరియు ఆధ్యాత్మిక విషయాలు ఒకటి ఆరు నిష్పత్తిలో ఉండాలి. పోలికలోని వ్యత్యాసాలను ఆయన స్పష్టంగా ఉపయోగిస్తాడు. ఉదా: విశాలత మరియు ఇరుకు మత్తయి 7:13-14, వెలుగు మరియు చీకటి మత్తయి 6:22-23, దేవుడు మరియు సిరి మత్తయి 6:24. దానధర్మంలో వినయం, ప్రార్థన మరియు ఉపవాసం గురించి ఖచ్చితమైన ప్రమాణాలు పాటించాలని ఆయన తన బోధలలో వివరించాడు. ఈ కొండమీద ప్రసంగంలో చివరిగా మనకు సులభంగా గుర్తుండే రెండు ఇళ్ళ ఉపమానంతో ముగుస్తుంది. మత్తయి 7:24-27. ఈప్రసంగంపై సులభపరిశీలన చేస్తే, ఆయనబోధనపై జనసమూహాలు బహుగా ఆశ్చర్యపోయినట్లుగా తెలుస్తుంది.

ప్రభువు యొక్క **<u>ఒలీవల కొండ ప్రసంగం</u>** పరిశుద్ధవారం సమయంలో జరిగింది. మన కొరకు ఆయన ఈ భూమిమీద తన చివరి సేవలో ఉన్నప్పుడు భవిష్యకోణం ద్వారా ఆయన యుగాంతపు విషయాలను ఇక్కడ ఆయన బోధించాడు. భవిష్యత్ విషయాలు మనం ప్రవచించలేక పోయినా, ఆయన చెప్పిన విషయలనుబట్టి మనం వాటిని తిరగి పునరుద్ఘాటించగలం. క్రీ.శ 70లో యెరూషలేం నాశనం లాంటి భయంకర తీర్పులు ఉంటాయి. చివరి దినాలలో యుద్ధాలు, కరువులు, భూకంపాలు ఉంటాయి. మత్తయి 24:7-8. చివరకు అంత్య తీర్పు ఉంటుంది. ఏమి జరుగబోతుందో ఉన్నది ఉన్నట్లు మనం చెప్పవలసియున్నది. ఆయన కేవలం తీర్పులగురించి మాత్రమే కాకుండా రాబోతున్న శ్రమలగురించి, తప్పుడు బోధనా వ్యాప్తి గురించికూడా ఆయన చెప్పియున్నాడు. ఇవన్ని మనం భరించి చివరివరకు ఇతరులతో మనం పోరాడవలసియున్నది.

ఆయన రాకడకు మనమందరం సిద్ధంగా ఉండాలని పదిమంది కన్యకల ఉపమానం తెలియజేస్తున్నది. మత్తయి 25:1-13. ఇది 5 మరియు 5వలే నలుపు తెలుపులాగా విరుద్ధంగా ఉంది. 14 నుండి 30 వచనాలలో దేవుడు మనకు ఇచ్చిన తలాంతులను మనం ఏ విధంగా ఉపయోగించాలో ఆయన బోధించాడు మరియు వాటిని సరైన రీతిగా మనం ఉపయోగించిన యెడల ఇంకా ఎక్కువగా ఇవ్వబడునని, ఉపయోగించని యెడల అవి తీసివేయబడునని ఒకదానికొకటి విరుద్ధమైన విషయాలు ఇవ్వబడినవి.

గతంలోని నోవహుదినములను భవిష్యత్‌లోని అంత్యదినాలకు ఉన్న సంబంధాన్ని ఆయన ఇస్తున్నాడు. గతమనేది భవిష్యత్తుకు ముందు మాట లాంటిది. దానినుండి మనం నేర్చుకోవాలి మరియు తప్పులు పునరావృతంకాకుండా చూచుకోవాలి.

**<u>పరిశుద్ధవారంలోని మాండీ గురువారం</u>** సాయంత్రం బోధలో పరిశుద్ధాత్మ ఏవిధంగా తెరవెనుక ఉండి పనిచేస్తుందో ఆయన మనకు తెలియ జేస్తున్నాడు. యోహాను 14:16-17, 36, 15:26, 16:7-11, 13-14. పరిశుద్ధాత్మ యొక్క పూర్తి వైభవాన్ని మరియు పనిని ఇక్కడ వర్ణించినంతగా క్రొత్తనిబంధనలో మరి ఎక్కడా కూడా వర్ణించబడలేదు. శిష్యులకు ఎంతటి చక్కని ఆదరణ మరియు ఇప్పుడు మనకు కూడా ఆఆదరణ ప్రకటించబడింది. ఆయనఖైదు చేయబడి శిలువశ్రమ అనుభవించుటకు ముందుగా ఈ విస్తారమైన బోధ చెప్పబడింది. ఇది మనకు ఒక పాఠంగా ఉంది. ఎందుకంటే ఈ అంత్యదిన శ్రమలకు ముందుగా మనంకూడా విస్తారంగా బోధించవలసి యున్నది. వ్యక్తిగతంగా ఆయన ఎదుర్కొనబోతున్న శ్రమ ఈ అద్భుతమైన బోధను ఏమాత్రము ఆటంకపరచలేకపోయినది.

14:19లో ఆయన అనుచరులు ఎదుర్కొనబోవుచున్నదాని గురించి స్పష్టమైన హెచ్చరిక ఉంది. అటువంటి స్పష్టమైన హెచ్చరికలు ఇతరులకు మనం ఇస్తున్నామా? 15:1నుండి చూస్తే దాక్ష మరియు తీగలు అను ఉపమానములో తీగలు ఏవిధంగా ద్రాక్షచెట్టుపై పూర్తిగా

ఆధారపడి ఉంటాయో అదే రీతిగా మనంకూడా పూర్తిగా ఆయన మీద ఆధారపడి ఉండాలి అని చెప్పుచున్నాడు. ఈ రీతిగా మన మీద పూర్తిగా ఆధారపడిన వారికి క్రీస్తులోని దేవుని విస్తారమైన కృప మరియు ఆశీర్వాదము అ ందిస్తున్నామా? మరియు ఆతదుపరి 17వ ఆధ్యాయంలో ఆయన ప్రధానయాజకుని యొక్క ఉత్తమమైన ఆధ్యాత్మిక ప్రార్ధనఉన్నది. పరిచర్యకు ముందుగా అనగా మనం ప్రజలను వాక్యం ద్వారా సంధించబోముందు ప్రార్ధించాలి. మరియు మనం బోధించబోయేది ప్రజల మనస్సులో నిలబడునట్లు ప్రార్ధించాలి. ఆ విధంగా మనం ప్రార్ధించుచున్నామా?

ఆయన బోధనలనుండి మనం నేర్చుకొవలసిన విషయాలు చాలా ఉన్నాయి. అందులో కొన్ని ఈ క్రింద వ్రాయబడినవి.

+ మీరు ఇష్టపడేవారు మరియు మిమ్ములను ఇష్టపడేవారిని దాటి ఇతరులకు వాక్యంతో .నిజంగా చేరుకొండి.
+ మీమీద ఆసక్తి చూపేవారిమీద శ్రద్ధచూపండి. వారి సందేహాలు ముందు మనం వినకపోతే మనమాటలు వారు ఎలా వినగలరు?
+ వారు అలోచించకోవడానికి ఏదో ఒక స్పష్టమైన సాక్ష్యాన్ని వాక్యం ఆఖర్లో వదలండి.
+ వాక్య పరిశోధన చేయండి, మీవాక్యం ప్రజలకు అర్ధం కావడానికి చక్కని దృష్టాంతాలు ఆలోచించండి.
+ చక్కగా వినేవారితో ముందుగా ఒక మంచి సంబంధం వాక్యంద్వారా ఏర్పరచుకొండి.
+ సాధ్యమైనంతవరకు అనుకూల పద్ధతిలో మీ బోధను ముగించండి.
+ వేషధారణను ఖండించబోయేముందు మీలో వేషధారణ లేకుండా చూచుకొండి.
+ మాటలద్వారా మరియు చేతలద్వారా మీ ప్రేమను ప్రదర్శించండి.
+ ప్రాపంచిక విషయాలనుండి ఆధ్యాత్మిక విషయాలవైపు సంభాషణను మార్చడానికి కృషిచేయండి.
+ పాపాన్ని ఖండించేందుకు ధర్మశాస్త్రాన్ని మాట్లాడు మరియు. రక్షణను ఒప్పించేందుకు సువార్తను మాట్లాడు.
+ ప్రజలకున్న మత జ్ఞానంమీద నీ వాక్యాన్ని నిర్మించు.
+ ఎంత చెప్పిని పశ్చాత్తపడని కఠినులను ధర్మశాస్త్రంయొక్క శిక్షకు వదలిపెట్టు.
+ క్రీస్తుకు మరియు ఈలోకదేవతకు (సిరి) ఉన్న వ్యత్యాసాన్ని స్పష్టంగా తెలియజేయి.
+ నీవాక్యంద్వారా పరిశుద్ధాత్ముడు తన ఇష్టానుసారమైన కాలంలో వారిమీద పనిచేసేంతవరకు ఒపికగా చూడండి.
+ భోదించుటకు అనువైన సమయంకొరకు ప్రార్ధించండి. బోధించకముందు, బోధించునప్పుడు మరియు భోధించన తర్వాత ప్రార్ధించండి.

## నిష్ణాత ఉపాధ్యాయుని గూర్చి ఇద్దరు ఉపాధ్యాయుల అభిప్రాయాలు
## Two Teachers on the Master Teacher

ఒక అధ్యాపకుడైన హెర్మన్ హోర్నే "యేసుయొక్క బోధనా పద్ధతులు" అను ఒకపుస్తకాన్ని వ్రాశాడు. ఇందులో ఒకగొప్ప ఉపాధ్యాయునికి ఉండవలసిన లక్షణాలు మరియు అర్హతలుఅన్ని కూడా యేసులో ఉన్నాయని ఆయన వ్రాశాడు.
ఒక గొప్ప ఉపాధ్యాయునికి ఉండవలసిన లక్షణాలు మరియు అర్హతలు ఏవనగా

1. ప్రపంచాన్ని కలుపుకుపోయే దృష్టి
2. మనిషియొక్క హృదయాన్ని అర్ధంచేసుకొనే అవగాహన
3. విషయబోధనపై పట్టు
4. బోధనలో ఖచ్చితమైన యోగ్యత
5. చక్కని బోధనను తయారుచేసుకొనే ఆసక్తికలిగిన జీవితం

ఇవన్ని మన ప్రభువైన యేసులో ఉన్నాయనుటలో ఎటువంటి సందేహంలేదు.
1. ఈ భూమి మీద ప్రభువు ఏ పని నిమిత్తం వచ్చాడో దాని గురించి యేసుకు ఒక చక్కని ప్రణాళిక ఉన్నది మరియు యేసు ఆపనికి కట్టుబడ్డాడు. ఆయన దృష్టి కేవలం ఇశ్రాయేలు దేశం కంటే ఎంతో ఎక్కువగా ఉన్నది. "నావి కాని గొర్రెలుకూడా ఉన్నవి. వాటిని కూడా నేను తీసుకొని రావాలి." ఆయన యొక్క అంతం మరియు దాని నెరవేర్పు ఆయనకు తెలుసు. అందువలననే ప్రపంచవ్యాప్తంగా తన రాజ్యం వ్యాపింప చేయుటకు ఆయన తన ప్రణాళికను ప్రారంభించాడు. "నేను, నేను మాత్రమే పైకెత్తబడిన యెడల అది అందరిని నావైపునకు అకర్షించగలదు." దేవుని రాజ్యం అంటే ఏమిటో ఆయన తన ఉపమానాలలోను మరియు ఇతర బోధలలోను చక్కగా బోధించాడు. కేవలం భూదిగంతములవరకు తన సువార్త వెళ్ళాలనే ఆజ్ఞఇవ్వడం మాత్రమే కాకుండా అది ఖచ్చితంగా వెళుతుందని ముందుగానే ప్రవచించాడు. ఆయన ఆరోహణమగుటకు ముందుగా "మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశముల యందంతటను మరియు భూదిగంతములవరకు నాకు సాక్షులు", అని ప్రవచించియున్నాడు. ఎంతో అద్భుతమైన ప్రవచనం గనుకనే దాని ప్రభావం మరియు నెరవేర్పు ఈదినాలలో జరుగుచున్నది.

2. యేసు దేవుడు గనుక మనిషియొక్క హృదయంలో ఉన్న ఆలోచన ఏమిటో ఆయనకు తెలుసు. మనిషియొక్క హృదాయాన్ని మనం చూడలేము కాని లేఖనం ఈవిధంగా చెప్పుచున్నది. "ఎందుకనగా నరుల హృదయాలోచన వారి బాల్యంనుండి చెడ్డది." అంతేకాకుండా "యేసు అందరిని ఎరిగినవాడు గనుక ఆయన తన్ను వారి వశము చేసికొనలేదు. ఆయన మనుష్యుని ఆంతర్యమును ఎరిగినవాడు గనుక ఎవడును మనుష్యుని గూర్చి ఆయనకు సాక్ష్యమియ్యనక్కరలేదు." లోతైన లేఖన ధ్యానంవలన "ఆత్మలను పరీక్షించుట" అంటే ఏమిటో మనకు చక్కగా నేర్చుకొనగలం.

3. యేసు బోధలను మనం గమనించినట్లయిన ఆయన ఒక నిష్ణాతుడుగా ఉన్నాడు. అవమానంలోకూడా ఆయన నేర్చుకొన్నాడు. ఇంకా భయంకరమైన శ్రమలో నుండికూడా ఆయన నేర్చుకొన్నాడు. "ఈయనకు మాదిరిగా ఏమనుష్యుడు కూడా ఎప్పుడూ మాట్లాడి యుండ లేదు." ఆయన బోధించిన తరువాత ఏ మనుష్యుడు ఆయనకు సమాధానమిచ్చుటకుగాని మరియు ప్రశ్నను వేయుటకుగాని తెగింప లేదు. అంతఖచ్చితంగా ఆయనజవాబిచ్చాడు. అంతఅత్యద్భుతమైన అంతులేని జ్ఞానంతో సమాధానమిచ్చుటకు ఆయనకున్నట్లు మనకు దైవ స్వభావంలేదు. అదికేవలం ఆయనకు మాత్రమే సాధ్యమైనది. ఆయితే మనం ఆయనతో కలసినడిచి నేర్చుకొనవచ్చును. ఆయనతో నడిచిన మరియు మాట్లాడిన సాధారణ వెర్రిమనుష్యులు అద్భుతమైన అపోస్తలులుగా మార్చబడ్డారు. వాళ్ళలో గ్రహించదగిన మార్పును మనం గమనించగలం. అదే రీతిగా మనం కూడా వాక్యంద్వారా యేసుతో నడిచి నేర్చుకొన్నట్లయిన అటువంటి మార్పు మనలో కూడా కనిపించగలదు.

4. యేసు మనకు తగిన గురువు అని నిరూపించుటకు మరోరుజువు ఏమనగా చదువులేని అమాయకులైన మనుష్యులు రబ్బీయొక్క విధ్యార్ధులుగా మారి అపోస్తలులుగా మారి లోకం లోనికి పంపబడ్డారు. యోహాను 3 మరియు 4 ఆధ్యాయాలలో నికోదేముతోను మరియు యాకోబుబావియొద్ద స్త్రీతో యేసు మాట్లాడిన సుదీర్ఘఉపదేశాలు ఆయనఅద్భుతమైన ఉపాధ్యాయుడు అనినిరూపిస్తున్నాయి. ఏమి తెలియని ఆమాయకులతో యేసుమాట్లాడి పాపమనగా అర్ధంచేసుకొని దాని నుండి బయటపడి కృపను అందుకొన గలిగేటంత జ్ఞానం వారు నేర్చుకొన్నారంటే యేసు బోధనా పటిమను గురించి చెప్పాలంటే మాటలు చాలవు.

5. బోధకు తగిన మాదిరికరమైన జీవితాన్ని ప్రభువు జీవించాడు. శాస్త్రులు మరియు పరిసయ్యులతోను మరియు యూదా జనాంగ మంతటితోను పోల్చిచూస్తే ఎంత వ్యత్యాసం. యేసు గురించి ఈరీతిగా చెప్పబడినది. "ఈయన ఏతప్పూచేయలేదు." ఈయన యందు నాకు ఏ దోషము కనిపించుటలేదు." యేసు ఈవిధంగా బోధించినాడు. "నానిమిత్తము తన ప్రాణమును పోగొట్టుకొనువాడు దాని దక్కించుకొనును." ఆయన మరణించి తిరిగి పునరుత్థానుడైనాడు. ప్రజలకు మనం బోధించేదానికి వ్యతిరేకంగా మన జీవితం ఉంట ప్రజల దృష్టిలో అంతకంటే ఘోరమైన విషయం లేదు. మనం బోధ ద్వారా వినేటిదానికన్నా ప్రజలు మన గురించి చూచేటువంటి విషయాలే వారిమీద ఎక్కువ ప్రభావం చూపగలవు. మనకు ఉన్న ముఖ్యసమస్యఏమంటే, పాపశరీరంయొక్క నిరంతర అభిరుచులమేర మనం శరీరంతో నిత్యం వ్యతిరేకంగా పోరాడవలసిన పరిస్థితే. బోధకునికన్నా పాపశరీరంలోఉన్న మనం వేరు కనుక మనం చేయు ప్రతి పాపమునకు ఖచ్చితంగా పశ్చాత్తాపపడి ప్రార్ధనలో క్షమాపణ కోరుకొనవలసియున్నది. ఒక్కోసారి మనంచేయు తప్పులు సరిచేసికొనుట కొరకు చాలా సమయం పట్టవచ్చు. కాని మన బోధకు విరుద్ధంగా ఉన్న మనజీవిత చిత్రాన్ని ఇది సరిచేసి సవరించగలదు. యేసుతో ఉన్న మన జీవితం ఇతరులకు ఓ చక్కని ఉదాహరణగా ఉంటుంది.

యేసు ఎలాగు బోధించాడో ఏలాగు ఉపదేశించాడో అనేదాని గురించి మరో అధ్యాపకుడు ఈ క్రిందివిధంగా వివరించాడు. "యేసు యొక్క బోధ ముఖ్యంగా యూదాపద్ధతిలో ఉంటుంది. పాశ్చాత్య దేశస్తుల మనస్సులమాదిరిగా అనుభవజ్ఞులైన మనుష్యుల మనస్సులు ఉండవు. మామూలుగా మనయొక్క ఆలోచన మరియు మాటలుచూస్తే స్పష్టంగాను విశాలంగాను మరియు వాస్తవఅర్ధానికి దగ్గరగాను ఉంటాయి.

మనకు ఎక్కువగా నచ్చే ఈ రకమైన సంభాషణద్వారా ముఖ్యవిషయాన్ని తీసుకొని దానిని వివిధ శాఖలుగా విభజించి, దానిని పూర్తిగా వివిధ అంశాల క్రిందకు తెచ్చి స్పష్టమైన దగ్గర దగ్గర భాగాలుగా చేసి వినేటువంటివారికి అర్ధమయ్యేవిధంగా మరియు విజ్ఞాపనా పూర్వకంగా మన సంభాషణ ముగుస్తుంది. దీనిద్వారా అటుఇటు ఊగుతున్న మనస్సును ఆకట్టుకొని ప్రయోగాత్మకమైన ఫలితాన్ని పొందగలం. కాని దీనికి విరుద్ధంగా అనుభవజ్ఞులు మాటలు ఉంటాయి. అనగా మన మాటలమాదిరిగా ఉండక కొంత వ్యతిరేకంగా ఉంటాయి. అనగా విశాలమైన అర్ధంకలిగిన ఒక ముఖ్యవిషయాన్ని చిన్న చిన్న చిరస్మరణీయ పదాలతో కుదించి అనేక అర్ధాలు కలిగిన సత్యాన్ని వడగట్టి క్లుప్తీకరించి సూటిగా విషయంపై కేంద్రీకరించి మాట్లాడం జరుగుతుంది. అంటే కొద్ది కొద్ది అద్భుతమైన పదాలతో గొప్ప గొప్ప సత్యాలను చెప్పడంలాంటిది. పాశ్చాత్యుల సంభాషణ ఒకలింకుకు ఇంకొక లింకు గట్టిగా జతజేయబడిన గొలుసు మాదిరిగా ఉండును. అయితే అనుభవజ్ఞులైన సంభాషణ రాత్రివేళ ఆకాశంలో నల్లని నేపథ్యంలో మిణుకు మిణుకుమను మండుచున్న అసంఖ్యాక నక్షత్రాలవలె నిండి ఉంటుంది. అనగా అర్ధంచేసుకొవడం చాలా కష్టమైన సంభాషణ వారిది.

యేసుయొక్క బోధనా రూపం ఇలాంటిది. ఆయన బోధించిన పలుసూక్తులు ఇలాగే ఉన్నాయి. ఎంతో విస్తారమైన ఉన్నతమైన సత్యాన్ని దిక్సూచిమాదిరిగా క్లుప్తీకరించి సంక్షిప్తమైన భాషలో వ్యక్తంచేసి మనస్సులో సూటిగా నాటుకొనే బాణం మాదిరిగా ప్రభువు మాటలు ఉం

టాయి. వాటిని చదవండి, వాటిని మీరు ధ్యానిస్తూఉండగా వాటిలో ప్రతిఒక్కటి కూడా మిమ్మును సుడిగుండం లాగినట్లుగా ఎంతో లోతులకు మీ మనస్సులను అవి లోపలకు లాగివేయగలవు. సామెతలవంటి ప్రభువుయొక్క సూక్తులు మొదట్లో మీకు అవి అర్థంకాక పోయినా ఖచ్చితమైన మరియు వేగవంతమైన భావ వక్యకీకరణతో అవి మీమనస్సులలో వేగంగా నాటుకుపోగలవు.

యేసు గొప్పఉపాధ్యాయుడని హోర్నే చెప్పిన విషయాలతో ఈఅధ్యాపకుడు అనేకవాటితో ఏకీభవిస్తున్నాడు. ఇది సహజమే కారణం వారు ఒకే విషయం గురించి వ్రాశారు కాబట్టి. ఈ అధ్యాపకుడు తన శైలిలో యేసు యొక్క ముఖ్య లక్షణాల జాబితాను ఈ క్రింది విధంగా వివరించాడు.

<u>1. అధికారం కలిగిన బోధ</u>:- మత్తయి 7:29 "యేసు ఈ మాటలు చెప్పి ముగించినప్పుడు జనసమూహములు ఆయన బోధకు ఆశ్చర్య పడుచుండిరి. ఏలయనగా ఆయన వారి శాస్త్రులవలెకాక అధికారముగలవానివలె వారికి బోధించెను." తీర్పు మరియు దయ, దేవుడు మరియు ప్రేమ మొదలగు గొప్ప అంశాలను తన బోధలుగా తీసుకొని వాటిలో ప్రభువు విహరించాడు.
<u>2. సాహసం</u>:- యోహాను 7:26 "ఇదిగో, ఈయన సాహసంగా మాటలాడుచున్నాడు..." పరిసయ్యుల మరియు శాస్త్రులను ఆయన ఎండగట్టిన విధానం ఎంత సాహసోపేతమైనదో ఆలోచించండి. (మత్తయి 23), యాజకులతోను మరియు లేవియులతోను ఆయన ఇదేవిధంగా మాట్లాడాడు. లూకా 10:25-37)
<u>3. బలము</u>:- అందుకందరు విస్మయమొంది ఇదిఎట్టిమాట? ఈయన అధికారముతోను బలముతోను అపవిత్రాత్మలకు ఆజ్ఞాపింపగానే అవి వదలిపోవుచున్నవని యొకనితో నొకడు చెప్పుకొనిరి. ఆయన చేసిన అద్భుతాలు ఆయన బోధలకు ప్రాముఖ్యతను కల్పించినవి అనునది సత్యము. కాని ఆయన కొలతలేని పరిశుద్ధాత్మతో నింపబడి సత్యముతో ప్రేరేపింపబడి బలముతో ఆయన బోధించుచుండగా ఆబలమైనబోధ వినువారి హృదయాలను మనస్సులను స్వాధీనం చేసుకుంది.
<u>4. దయగలిగినది</u>:- లూకా 4:22 "అప్పుడందరు ఆయననుగూర్చి సాక్ష్యమిచ్చుచు, ఆయన నోటనుండి వచ్చిన దయగల మాటలకు ఆశ్చర్యపడి ఆయన యోసేపు కుమారుడు కాడా? అని చెప్పుకొనిరి." ప్రకాశించుచూ వెచ్చగా ఉన్న దయగలిగిన మాటలు ప్రభువు సొంతం. అయితే ఆయన వ్యతిరేకుల మాటలు కఠినమైనవి, గర్వంతో కూడుకున్నవి, ప్రేమలేనటువంటివి. ఇవి ఆయనకు పూర్తి విరుద్ధమైనవి. సబ్బాతు దినాన ఆయన చేసిన స్వస్థతకార్యంగురించి వారు అభ్యంతరం లేవదీసి ఇది మరొక దినాన ఎందుకు చేయ కూడదు అని దయలేకుండా మాట్లాడిన విధానాన్ని గురించి ఆలోచించండి.
<u>5. అందరు సమానమే</u> మరియు ఆయన తన ప్రసంగంలో మనుష్యులను మనుష్యులగానే చూశాడు తప్ప వారి తరగతినిగాని, ఉన్నతమైన స్థితినిగాని ఆయన చూడలేదు. ఒక ఉన్నత పదవిలో ఉనన సుంకపు గుత్తదారునితో ఆయన మాట్లాడిన విధానంచూస్తే ఆశ్చర్యం. తక్కువతరగతివారితోను మరియు ఎక్కువ తరగతివారితోను ఆయన ఒకే విధంగా వ్యవహరించాడు. మత్తయి 9:10, 11:19, 21:31-32. ఆయన ఏమైతే బోధించాడో ఆదేవిధంగా ఆయన నివసించాడు.

## <u>ముగింపు Conclusion</u>

ఆయన లేఖనములను సరిగా బోధించినదాని గురించి మరియు వాక్యంవైపు ప్రజలను మళ్ళించినదాని గురించి ఆలోచించండి. రోజువారి జీవితంలో జరిగే విషయాలను ఉపయోగించి భావిజీవితాన్ని గురించి ఆయన బోధించాడు. అందరికి అర్థంఅయ్యేలాగున జీవితభాషలో ఆయన మాట్లాడాడు. భూసంబంధమైన చిత్రాన్ని తీసుకొని దాని ద్వారా పరలోక సంబంధమైన చిత్రాన్ని భూసంబంధమైన మనస్సులలో చక్కగా చిత్రీకరించేవాడు. ఈవిధానం వారి మనస్సులను జీవితాలను సరిచేసింది. పొలంలో ఊగుతున్న లిల్లీల అందాన్ని, కాపరిని అనుసరిస్తున్న గొర్రెలు, ఇరుకు మరియు విశాల మార్గాలు, చీకటిలో దీపాలతో పెండ్లి ఊరేగింపు కొరకు ఎదురు చూస్తున్న కన్యకలు, దేవాలయంలో విస్తృత వేషధారణ ప్రార్ధనతోకూడిన పరిసయ్యుడు మరియు వంచిన తలతో వినయ ప్రార్ధన కలిగిన సుంకరి, తన భవనంలో ఉన్నత ఆసనంపై విందులో కూర్చుని ఉన్న ధనవంతుడు, ద్వారంవద్ద కుక్కలు తన పుండ్లు నాకుతుండగా పడియున్న బిక్షగాడు ఇలాంటి వందలాది చిత్రకథలను తన ఆత్మీయబోధలలో ప్రభువు ప్రజలకు అర్ధమయ్యేలా బోధించాడు. ఈయన బోధించిన విధంగా ఏ మనుష్యుడు ఎప్పుడు కూడా బోధించకపోయినా, ఆయన నుండి చక్కని విషయాలను శైలిని నేర్చుకోవడానికి మనం సాధ్యమైనంతవరకు ఆయనను అనుసరించడం ఎంతో ఆశీర్వాదకరం.

రెవ. డేవిడ్ కీని
**Rev. David Koenig**